తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 4
సంచిక : 17
పేజీలు - 8
వెల- రూ 5 : 00
prajamantalu.com

# ప్రజా మంటలు

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు


ఆదివారం 04, జూన్ 2023

## ప్రమాదస్థలానికి చేరుకున్న మోడీ - ఘటనపై వివరాలు తెలుసుకున్న ప్రధాని



**బాలాసోర్,జూన్3(ప్రజా మంటలు) :** ఒడిశాలో కనీవినీ ఎరుగని మహా విషాదం చోటుకున్న రైతు ప్రమాద దుర్ఘన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రమాద స్థలిని శనివారంనాడు సందర్శించారు. పరిస్థితిని సమీక్షిస్తున్న కేంద్రం మంత్రులు, రైల్వే అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముమ్మరంగా జరుగుతున్న సహాయక ఏర్పాట్లను పర్యవేక్షించారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రాథమిక నివేదిక వివరాలను ప్రధానికి వివరించారు. అనంతరం కటక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను సందర్శింయారు. రైలు ప్రమాద బాధితులను ప్రధాని మోడీ పరామర్శించారు. కటక్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు.

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri



# రాంగ్ సిగ్నల్..!

## ఒడిశా రైలు ప్రమాదంలో మృతుల సంఖ్య 288కి చేరిక

### వేయికి పైగా క్షతగాత్రులు...భద్రక్ ఆస్పత్రికి తరలింపు

### కొనసాగుతున్న సహాయ చర్యలు... సిఎం నవీన్ పట్నాయక్ రాక

### మృతుల కుటుంబాలకు పది లక్షల పరిహారం... విచారణకు ఆదేశం

### ఘటనపై ప్రధాని మోడీ, రాష్ట్రపతి ముర్ము తీవ్ర దిగ్భ్రాంతి

**భువనేశ్వర్,మే3(ప్రజా మంటలు):** ఒడిశా రైలు ప్రమాదంలో మృతుల సంఖ్య 288కి చేరింది. రైలు ప్రమాదంలో మరో 900 మందికిపైగా తీవ్రగాయాలు అయ్యాయి. బాలాసోర్‌లో గూడ్స్ రైలును కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ఢీకొన్న ఘటనలో తొలుత సాధారణ ప్రమాదంగగా భావించారు. అయితే ఇది ఘోర ప్రమదంగా మారింది. దీంతో చెన్నై కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌కు చెందిన 13 బోగీలు పట్టాలు తప్పాయి. కోరమండల్ రైలు బోగీలపై యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ దూసుకెళ్లింది. ఘటనలో యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ 4 బోగీలు పట్టాలు తప్పాయి. రైలు ప్రమాదంలో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంది. ఘటనాస్థలంలో 200 అంబులెన్స్‌లు సహాయక చర్యలు అందిస్తున్నాయి. రైలు ప్రమాద ఘటనతో రైల్వే శాఖ 18 రైళ్లను రద్దు చేసింది. రైలు ప్రమాదంలో చనిపోయినవారికి రైల్వేశాఖ ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున నష్టపరిహారం అందించనున్నట్టు తెలిపింది. ఇక తీవ్రంగా గాయపడినవారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం అందించనుంది. పశ్చిమబెంగాల్‌లోని షాలిమార్ నుంచి చెన్నై సెంట్రల్ స్టేషన్‌కు ప్రయాణిస్తున్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ (12841) శుక్రవారం రాత్రి 7.20 గంటల సమయంలో పట్టాలు తప్పి గూడ్స్ రైలును ఢీకొంది. దాదాపు 15 కోచ్‌లు పట్టాలు తప్పగా.. వాటిలో ఏడు తిరగబడిపోయాయి. వాటిలో కొన్ని పక్కనే ఉన్న మరో ట్రాక్‌పై పడ్డాయి. కొద్దిసేపటికి.. ఆ రెండో ట్రాక్ మీదుగా హౌరాకు వెళ్తున్న బెంగళూరు-హౌరా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నంబర్ 12864) ట్రాక్‌పై పడి ఉన్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ కోచ్‌లను ఢీకొంది. ఆ తాకిడికి బెంగళూరు-హౌరా ఎక్స్‌ప్రెస్కు చెందిన నాలుగైదు బోగీలు పట్టాలు తప్పినట్టు సమాచారం. తిరగబడిపోయిన బోగీల కింద వందలమంది చిక్కుకుపోయారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే ప్రమాదం ఉందని

మిగతా... 2లో

### ప్రమాదంతో

## పలు రైళ్లు రద్దు

**హైదరాబాద్,మే3(ప్రజా మంటలు):** ఒడిశాలో ఘోర రైలు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. పశ్చిమబెంగాల్‌లోని షాలిమార్ నుంచి చెన్నై సెంట్రల్ స్టేషన్‌కు ప్రయాణిస్తున్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ (12841) శుక్రవారం రాత్రి 7.20 గంటల సమయంలో పట్టాలు తప్పి గూడ్స్ రైలును ఢీకొంది. దాదాపు 15 కోచ్‌లు పట్టాలు తప్పగా.. వాటిలో ఏడు తిరగబడిపోయాయి. రైలు ప్రమాదం కారణంగా నేడు, రేపు పలు రైళ్లను రైల్వే శాఖ రద్దు చేసింది. మరి కొన్ని రైళ్లను దారి మళ్లించింది.

## సిగ్నలింగ్ సిబ్బంది నిర్లక్ష్యం..!

- మెయిన్ లైన్‌లో వెళ్లాల్సిన కోరామండల్ లూప్‌లైన్‌లోకి
- పొరపాటు వ్యవహారంపై ఆరా తీస్తున్న దర్యాప్తు బృందం
- సిగ్నల్ రాంగ్ కారణంగానే ఘోర ప్రమాదం జరిగినట్లు గుర్తింపు

**భువనేశ్వర్,జూన్3(ప్రజా మంటలు):** రైలు ప్రమాదానికి సిగ్నలింగ్ వ్యవస్థ ఫెయిల్యూరే కారణం అని తేలింది. వరుసగా మూడు రైళ్లు ఢీకొని ప్రమాదం జరగడానికి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా కానవచ్చింది. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంపై రైల్వేశాఖకు నిపుణుల బృందం ఇచ్చిన ప్రాథమిక నివేదికలో విస్తుపోయే నిజాలు వెల్లడయ్యాయి. మెయిన్‌లైన్‌పైనే కోరమాండల్‌కు సిగ్నల్ ఉంది..కానీ లూప్‌లైన్‌లో ఆగివున్న గూడ్స్‌ను కోర మాండల్ ఢీకొన్నది. మెయిన్ లైన్‌లో వెళ్లాల్సిన కోరా మండల్ గూడ్స్ ఉన్న లూప్ లైన్‌లోకి ఎలా వెళ్లిందన్నది మిస్టరీగా మారింది. ఇక్కడే ఘోర ప్రమాదం జరగడానికి కారణం అయ్యింది. కోరమాండల్ ట్రైన్‌కు 6:55 గంటలకు ప్రమాదం జరగ్గా కోరమాండల్ రైల్‌లోని 21 బోగీలు పట్టాలు తప్పాయి. మొదట సిగ్నల్ ఇచ్చినా.. ఆ తర్వాత దాన్ని ఆపేశారు. దీంతో కోరమాండల్ రాంగ్ ట్రాక్‌పైకి వెళ్లాల్సి వచ్చింది.. మెయిన్‌లైన్ బదులు లూప్‌లైన్‌లోకి కోరమాండల్ వెళ్లింది. దీంతో లూప్‌లైన్‌లో ఉన్న గూడ్స్‌ను కోరమాండల్ ఢీకొట్టింది. గార్డ్ బ్రేక్ వ్యాన్, హాల్ కోచ్‌లు మెయిన్‌లైన్‌పై ఉన్నాయని నిపుణుల బృందం తేల్చింది. సిగ్నల్ ఇచ్చే సిబద్ధం వైఫల్యం స్పష్టంగా ఉంది. ఇదిలావుంటే ఒరిస్సాలో జరిగిన రైలు ప్రమాదం.. కేవలం 30 సెకండ్ల వ్యవధిలోనే జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. యశ్వంత్పూర్ ఎక్స్‌ప్రెస్ నాలుగు భోగీలు, బహనాడ, రైల్వే స్టేషన్ సమీపంలో పక్కకు ఒరిగిపోవడంతో.. అదే సమయంలో పక్కగా వచ్చినటువంటి,

మిగతా... 2లో



### ఒడిశా రైలు ప్రమాదంపై

## ఉన్నతస్థాయి దర్యాప్తు

- సహాయక చర్యలను పర్యవేక్షించిన రైల్వే మంత్రి
- తక్షణ సాయం ప్రకటన...ఘటనపై ఆరా తీస్తున్నాం
- రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటన

**భువనేశ్వర్,మే3(ప్రజా మంటలు):** ఒడిశాలో మూడు రైళ్లు ప్రమాదానికి గురికావడంపై అత్యున్నత స్థాయి దర్యాప్తు నిర్వహిస్తామని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ శనివారం చెప్పారు. సహాయక చర్యలపైనే తాము ముఖ్యంగా దృష్టి సారించామని, బాధితులకు వైద్య సహాయం అందించడమే తమ మొదటి కర్తవ్యమని చెప్పారు. భారతీయ రైల్వేలు విడుదల చేసిన ప్రకటనలో, ఈ ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు జరుగుతుందని తెలిపింది. సౌత్ ఈస్ట్ సర్కిల్ రైల్వే భద్రతా కమిషనర్ ఏఎం చౌదరి నేతృత్వంలో ఈ స్వతంత్ర దర్యాప్తు జరుగుతుందని తెలిపింది.

మిగతా... 2లో

### కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లో

## 120 మంది ఏపీ వాసులు

- విజయవాడలో హెల్ప్‌లైన్ ఏర్పాటు
- నేడు ఒడిశాలో సంతాపదినంగా ప్రకటన
- ఘటనపై ఆరా తీసిన ప్రధాని మోడీ

**భువనేశ్వర్,మే3(ప్రజా మంటలు):** కోరమండల్ ఎక్స్ ప్రెస్ లో విజయవాడకు చెందిన 120 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరంతా షాలిమార్ నుంచి విజయవాడకు వస్తున్నట్లు సమాచారం. వీరికి ఎలాంటి గాయాలు కాలేదని తెలుస్తోంది. విజయవాడ హెల్ప్ లైన్ల కోసం 086667055, 2576924 రైల్వే అధికారులు ప్రకటించారు. రైలు ప్రమాద ఘటన నేపథ్యంలో ఒడిశా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శనివారం రాష్ట్రంలో సంతాప దినంగా పాటించనుంది. ఈ మేరకు ఎలాంటి వేడుకలు నిర్వహించొద్దని ఆదేశాలు జారీ చేసింది.

మిగతా... 2లో





### ఆపదలో ఉన్నవారికి

## ఆపన్న హస్తం

- ప్రమాదస్థలిలో స్థానికులు సహాయక చర్యలు
- క్షతగాత్రులను కాపాడేందుకు రక్తదానం
- రక్తదానం కోసం స్థానిక యువకులు క్యూ

**బాలాసోర్,జూన్3(ప్రజా మంటలు):** ఆపదలో చేయూతనిచ్చినవాడిని దేవుడిలా వచ్చి ఆదుకుంటున్నారు స్థానిక ప్రజలు.రైలు ప్రమాదంలో క్షతగాత్రులైన వారిని ఆదుకునేందుకు ఒడిషా వాసులు క్యూ కట్టారు. వందలు, వేల సంఖ్యలో ఉన్నారని ఒడిశా వాసులు రుజువు చేశారు. మూడు రైళ్లు ప్రమాదానికి గుర్తె, వందలాది మంది దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతూ ఉంటే, వారిని ఆదుకోవడం కోసం రక్తదానం చేస్తామంటూ

మిగతా... 2లో


### రైలు ప్రమాద ఘటనపై

## సోనియా విచారం


- అధీర్ రంజన్‌ను ఘటనా స్థలికి వెళ్లాలని ఆదేశం

**న్యూఢిల్లీ,జూన్3(ప్రజా మంటలు):** ఒడిశాలోని బాలాసోర్‌లో జరిగిన ఘోర రైలు ప్రమాద ఘటనపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తీవ్ర విచారం వ్యక్తం చేశాయి. ఇది చాలా దురదృష్టకర ఘటన అని అన్నారు. అనేక మంది ప్రాణాలు కోల్పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తననెంతో కలిచివేసిందని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని అన్నారు. కాగా, ఘటనా స్థలికి వెళ్లి పరిస్థితిని తెలుసుకోవాలని, కాంగ్రెస్ కార్యకర్తలు, అనుబంధ సంస్థలు చేస్తున్న సహాయక కార్యక్రమాలను సమీక్షించాలని లోక్‌సభలో

మిగతా... 2లో



## ప్రజానాడి




## రాష్ట్రవ్యాప్తంగా రైతు దినోత్సవం

- 65 లక్షల రైతులకు రూ. 66 వేల కోట్ల పెట్టుబడి సాయం
- 27 లక్షల వ్యవసాయ మోటార్లకు ఉచితంగా విద్యుత్
- వ్యవసాయాన్ని పండగ చేసిన ఘనత మాది
- రైతు సంక్షేమంపై మంత్రి కెటిఆర్ ట్వీట్
- ఒడిశా రైలు ప్రమాదంపై కెటిఆర్ దిగ్భ్రాంతి

**హైదరాబాద్,జూన్3(ప్రజా మంటలు):** తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా శనివారం రైతుదినోత్సవం నిర్వహించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ, రైతాంగాన్ని ఉద్దేశించి మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. వ్యవసాయం దండుగ అన్నచోటనే పండుగ అయ్యింది. నెర్రెలు బారిన ఈ నేల దశాబ్ది లోపే 2 కోట్ల ఎకరాల పచ్చని మాగాణమైంది! అని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. కరువునేలగా అల్లాడిన తెలంగాణ ఇవాళ దేశానికి బువ్వపెట్టే అన్నపూర్ణగా మారింది. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని కిసాన్ సర్కార్ దేశంలో ఎక్కడాలేని విధంగా రైతన్నకు అందిస్తున్న వరాల వల్లనే ఈ అద్భుతం ఆవిష్కృతమైందని కేటీఆర్ స్పష్టం చేశారు. తొమ్మిదేళ్లలోనే నెర్రెలుబారిన



ఈ నేల దేశానికి ధాన్యాగారమైందంటే దానికి కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రైతు ప్రభుత్వమే! అని కేటీఆర్ పేర్కొన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని పథకాల వల్లనే ఈ అద్భుతం సాధ్యమైంది అని కేటీఆర్ అన్నారు. 65 లక్షల మంది రైతులకు రూ.66 వేల

మిగతా... 2లో

### ఆర్థిక, రాజకీయ అండతో


## ప్రభుత్వ స్థలంలో ప్రైవేట్ నిర్మాణం

### అందరికీ చెందిన "సర్దార్ సత్రాన్ని" ఆక్రమించుకున్న రాజకీయాలు

### సర్దార్ సత్రాన్నికాపాడమని కౌన్సిలర్ జయశ్రీ డిమాండ్

**జగిత్యాల జూన్ 03 (ప్రజా మంటలు):** జగిత్యాల పట్టణానికి ఒక రోజు తలమానికం. అన్నీ వర్గాల వారికి అందుబాటులో ఉన్న సామాజిక భవనం, సమావేశ స్థలం. కానీ ఈ నాడు కొందరి చేతుల్లోనే బందీగా మారిందని, ప్రజలకు అందుబాటులో లేకుండా తమ రాజకీయ బలంతో కొందరు ఆక్రమించుకొంటున్నారని, దాన్ని కాపాడాలని పట్టణ 35 వ వార్డ్ కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. జగిత్యాల పట్టణ నడిబొడ్డున అన్ని వర్గాల వారు 1948 నుండి 1952 వరకు చందాలు పోగుచేసి, 1952లో 30 గుంటల స్థలాన్ని కొనుగోలు చేసి, అప్పటి జాతీయ నాయకులు సర్దార్ వల్లబాయ్ పటేల్ గారి స్పూర్తితో ఆ స్థలంలో నిర్మించిన భవనాన్ని, " సర్దార్ సత్రం "

మిగతా... 2లో





# రాష్ట్రవ్యాప్తంగా రైతు దినోత్సవం

మొదటిపేజీ తరువాయి..

కోట్ల పెట్టుబడి సాయంగా రైతుబంధు కింద అందించిన ఏకైక ప్రభుత్వం అని ఆయన పేర్కొన్నారు. ఒక్కో రైతుకు రూ. 5 లక్షల చొప్పున లక్షా 782 రైతు కుటుంబాలకు రూ.5,039 కోట్లు పరిహారంగా చెల్లించి ఆదుకున్నది మన ప్రభుత్వం. 27 లక్షల వ్యవసాయ మోటార్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్న తొలి రాష్ట్రం తెలంగాణ అని కేటీఆర్ స్పష్టం చేశారు.

ప్రతిదశలోనూ రైతుకు అండగా ఉండేందుకు 10,769 గ్రామాల్లో రైతుబంధు సమితులు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. భూ యాజమాన్య హక్కులపై స్పష్టత ఇచ్చేందుకు గానూ భూ రికార్డుల సమగ్ర ప్రక్షాళన చేపట్టి ధరణి ద్వారా శాశ్వత పరిష్కారం చూపించామన్నారు.

రైతులను సంఘటితం చేసేందుకు ప్రతి 5వేల ఎకరాలకు ఒక క్లస్టర్ చొప్పున 2,601 రైతువేదికల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందిస్తున్నామని తెలిపారు. పండిన పంట నిలవకు నూతన మార్కెట్ షెడ్లు, గోదాముల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. పండిన ధాన్యం మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. రైతన్నకు అండగా తీసుకున్న చర్యల మూలంగా తెలంగాణలో సాగు విస్తీర్ణం 1.31 కోట్ల ఎకరాల నుండి 2.09 కోట్ల ఎకరాలకు పెరిగిందని తెలిపారు. 2014లో 68 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి నేడు 2.60 కోట్ల టన్నుల మెట్రిక్ టన్నులకు ధాన్యం ఉత్పత్తి పెరిగిందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## ఒడిశా రైలు ప్రమాదంపై కెటిఆర్ దిగ్భ్రాంతి

ఒడిశా రైలు ప్రమాద ఘటనపై తెలంగాణ ఐటీశాఖ మంత్రి కేటీఆర్ స్పందించారు. ఆ దుర్ఘటనలో 250మందికి పైగా ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైలు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. ప్రమాద బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు వెల్లడించారు. రైలు ప్రమాదాన్ని నివారించే యాంటీ కొలిజన్ డివైస్‌లు ఏమైనట్లు మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. ప్రమాద తీవ్రత చాలా ఊహించని రీతిలో ఉందని, ఈ విషాదం జరగాల్సింది కాదు అని ఆయన తన ట్విట్టర్‌లో తెలిపారు.

# రైలు ప్రమాద ఘటనపై సోనియా విచారం

**మొదటిపేజీ తరువాయి..**

కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ చౌదరిని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆదేశించారు. బాలాసోర్ రైలు ప్రమాద ఘటనలో వందలాది మంది ప్రాణాలు కోల్పోవడంపై కాంగ్రెస్ ఎంపీ అధీర్ రంజన్ చౌదరి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని మొదట్నించీ తాను చెబుతూనే ఉన్నానని ఉన్నారు. 'బుల్లెట్ ట్రైన్ల కారణంగా ఎక్కువ మొత్తాన్ని దానికి ఖర్చు చేస్తున్నారు. వందే భారత్ రైళ్ల గురించి ప్రతి రోజూ చెబుతున్నారు. రోజూ 25 లక్షల మంది రైళ్లలో ప్రయాణిస్తున్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అది చాలా పెద్ద తప్పిదం అవుతుంది. రైళ్లు ఢీకొనకుండా 'యాంటీ డివైస్'ల గురించి చాలా గొప్పగా చెబుతున్నారు. ఆ పరికరాలు ఏవని, మూడు రైళ్లు ఢీకొన్నాయని అధీర్ రంజన్ చౌదరి సూటిగా ప్రశ్నించారు.

# ఒడిశా రైలు ప్రమాదంపై ఉన్నతస్థాయి దర్యాప్తు

**మొదటిపేజీ తరువాయి..**

రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ శనివారం మీడియాతో మాట్లాడుతూ, జాతీయ విపత్తు స్పందన దళం బృందాలకు ధన్యవాదాలు తెలిపారు. బాలాసోర్‌లో జరిగిన రైలు ప్రమాదం నేపథ్యంలో హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టి, చురుగ్గా సహాయపడుతున్నందుకు ఎన్‌డీఆర్ఎఫ్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బందితో మాట్లాడారు. సహాయక చర్యలపైనే తాము ముఖ్యంగా దృష్టి సారించామని చెప్పారు. జిల్లా అధికార యంత్రాంగం నుంచి అనుమతి వచ్చిన తర్వాత పునరుద్ధరణ చర్యలు ప్రారంభమవుతాయని చెప్పారు. అత్యున్నత స్థాయి దర్యాప్తు నిర్వహిస్తామని, అదేవిధంగా రైల్వే భద్రతా కమిషనర్ స్వతంత్ర దర్యాప్తు చేస్తారని తెలిపారు. అంతకుముందు ఆయన ప్రమాదానికి గురైన రైలు బోగీలను క్షుణ్ణంగా పరిశీలించారు. సంఘటనా స్థలంలో అన్ని వైపులా నడుచుకుంటూ వెళ్లి పరిశీలించారు. ఇది అత్యంత దారుణ, విషాదకర దుర్ఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. బాధితులకు సాధ్యమైనంత అత్యుత్తమ వైద్య సేవలను అందజేస్తామని చెప్పారు. మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు నష్టపరిహారాన్ని శుక్రవారం ప్రకటించినట్లు తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం అనుమతి వచ్చిన తర్వాత పునరుద్ధరణ చర్యలు ప్రారంభమవుతాయన్నారు. ప్రయాణికుల కోసం గాలింపు, సహాయక చర్యల్లో చురుగ్గా పాల్గొంటున్న ఎన్‌డీఆర్ఎఫ్ అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. తాజా సమాచారం ప్రకారం ఈ ప్రమాదంలో 280 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. సుమారు 900 మంది గాయపడినట్లు సమాచారం. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు చొప్పున, తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులకు రూ.2 లక్షలు చొప్పున, స్వల్పంగా గాయపడినవారికి రూ.50,000 చొప్పున నష్టపరిహారం చెల్లించనున్నట్లు భారతీయ రైల్వేలు ప్రకటించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దారుణంపై తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. బాధితులకు ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి నుంచి సహాయాన్ని ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున, గాయపడినవారికి రూ.50,000 చొప్పున ఆర్థికసాయం ప్రకటించారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పశ్చిమ బెంగాల్ పర్యటనను అర్థాంతరంగా ముగించుకుని బాలాసోర్‌కు బయల్దేరారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ శనివారం సంఘటన స్థలానికి చేరుకుంటారని టీఎంసీ ఎంపీ డోలా సేన్ చెప్పారు. సహాయక చర్యల్లో పాలుపంచుకోవడం కోసం ఖరగ్‌పూర్ నుంచి అధికారులను ఆమె పంపించారని చెప్పారు. ఒడిశాలోని బాలాసోర్ జిల్లా, బహంగా బజార్ స్టేషన్ సమీపంలో శుక్రవారం సాయంత్రం 6.55 గంటల నుంచి 7 గంటల మధ్యలో ఈ దారుణం జరిగింది. బెంగళూరు-హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ మొదట పట్టాలు తప్పినట్లు తెలుస్తోంది. ఈ రైలు బోగీలు పక్కనే ఉన్న పట్టాలపై పడ్డాయని, ఆ తర్వాత షాలిమార్-చెన్నై కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పి, బెంగళూరు-హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌పై పడిందని, అంతేకాకుండా ఆ పక్కనే పార్క్ చేసి ఉన్న ఓ గూడ్స్ రైలుపై పడిందని తెలుస్తోంది. ఇదంతా కేవలం 5 నిమిషాల వ్యవధిలోనే జరిగిందని చెప్తున్నారు. కోల్‌కతాకు దక్షిణ దిశలో 250 కిలోమీటర్ల దూరంలో, భువనేశ్వర్‌కు ఉత్తర దిశలో 170 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడానికి కారణాలేమిటో ఇంత వరకు తెలియడం లేదు.





# రాంగ్ సిగ్నల్..

**మొదటిపేజీ తరువాయి..**

అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక తిరగబడ్డ కోచ్‌ల కింద చిక్కుకుపోయి.. ఇరుక్కుపోయి.. కాళ్లు, చేతులు తెగి.. కాపాడాలంటూ హృదయవిదారకంగా వారు చేస్తున్న ఆర్తనాదాలు.. చెల్లాచెదురుగా పడిన బోగీలతో ఆ ప్రాంతమంతా భీతావహంగా మారింది. సహాయకచర్యలకు చీకటి అడ్డంకిగా మారింది. వారిని ఆ బోగీల నుంచి తీసి ఆస్పత్రికి తరలించడం కష్టంగా మారింది. రాత్రంతా సహాయక చర్యలు కొనసాగాయి. శనివారం ఉదయం వరకూ మృతుల సంఖ్య 233కు చేరుకోగా.. 900 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. కాగా.. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్, బెంగళూరు-హౌరా ఎక్స్‌ప్రెస్‌లలో ఏది తొలుత పట్టాలు తప్పి ప్రమాదానికి గురైందనే విషయంపై రెండు రకాల కథనాలు వినిపించాయి. తొలుత కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ గూడ్స్‌ను ఢీకొన్నట్టు వార్తలు వచ్చాయి. కానీ.. తొలుత పట్టాలు తప్పింది బెంగళూరు-హౌరా ఎక్స్‌ప్రెస్సేనంటూ పీటీఐ వార్తాసంస్థ పేర్కొంది. కానీ.. మొదట పట్టాలు తప్పింది కోరమాండలేనని రైల్వే అధికార ప్రతినిధి అమితాభ్ శర్మ స్పష్టం చేశారు. ఒడిశాలో జరిగిన రైలు ప్రమాద ఘటన తీవ్ర విషాదం నింపింది.రైల్వే అధికారులు, ఆర్మీ సైన్యం సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ప్రమాదంపై ప్రధాని మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి ప్రకటించారు. రాష్ట్ర వేడుకలను రద్దు చేసిన ఒడిశా సర్కార్ ..ఒక రోజు సంతాప దినంగా ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రైల్వే శాఖ రూ. 10 లక్షల పరిహారం ప్రకటించింది. ఒడిశా రైలు ప్రమాదం జరిగిన స్థలం దగ్గరకు సీఎం నవీన్ పట్నాయక్ చేరుకున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరుపై అధికారులను, స్థానికులను అడిగి తెలుసుకుంటున్నారు. ఘటనా స్థలంలో ఎక్కడ చూసినా మృతదేహాలు కుప్పలు తెప్పలుగా పడి ఉన్నాయి. ఎంతో మంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నా బోగీల కింద చిక్కుకున్న చాలా మంది బాధితులు సాయం కోసం ఆర్జిస్తున్నారు. 7 ఎన్డీఆర్ఎఫ్, 5 ఓడీఆర్ఎఫ్, 24 ౯÷ర్ సర్వీస్ యూనిట్స్ ,లోకల్ పోలీసులు,వాలంటీర్లు సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ప్రమాదంలో చాలా మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వీరందరికీ రక్తం అవసరం ఉందని తెలిసి చాలా మంది రక్తదానం చేసేందుకు భద్రక్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి క్యూ కట్టారు. క్యూలో నిలబడి రక్తదానం చేస్తున్నారు. ప్రయాణికుల ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఒడిశా రైలు ప్రమాదంలో వందలాది మంది కొద్దీ ప్రాణాలు కోల్పోవడం పట్ల నేపాల్ ప్రధాని పుష్ప కమల్ దహల్ సంతాపం తెలిపారు. 'ఈరోజు భారతదేశంలోని ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదంలో వందలాది మంది ప్రాణాలు కోల్పోవడం చాలా బాధ కలిగించిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పరిశీలిస్తున్నారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు.

రైలు ప్రమాద ఘటన చాలా బాధాకరమన్నారు. ప్రస్తుతం సహాయక చర్యలపై ఫోకస్ పెట్టామని చెప్పారు. బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని చెప్పారు. దర్యాప్తుకు హైలెవర్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. విచారణ తర్వాతే ప్రమాదానికి గల కారణాలు తెలుస్తాయన్నారు.



# ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం

**మొదటిపేజీ తరువాయి..**

వందలాది మంది బాలాసోర్ ఆసుపత్రులకు రాత్రికి రాత్రి రావడం అభినందనీయం. రక్తదానం చేయడం కోసం వందలాది మంది బారులు తీరారు. ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

ఒడిశాలోని బాలాసోర్ జిల్లా, బహనాగా బజార్ స్టేషన్ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన ప్రమాదంలో వందలాది మంది మృత్యువాతపడగా వేలలో గాయపడ్డారు. బెంగళూరు-హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ మొదట పట్టాలు తప్పినట్లు తెలుస్తోంది. ఈ రైలు బోగీలు పక్కనే ఉన్న పట్టాలపై పడ్డాయని, ఆ తర్వాత షాలిమార్-చెన్నై కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పి, బెంగళూరు-హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌పై పడిందని, అంతేకాకుండా ఆ పక్కనే పార్క్ చేసి ఉన్న ఓ గూడ్స్ రైలుపై పడిందని తెలుస్తోంది.

ఇదంతా కేవలం 5 నిమిషాల వ్యవధిలోనే జరిగిందని చెప్తున్నారు. కోల్‌కతాకు దక్షిణ దిశలో 250 కిలోమీటర్ల దూరంలో, భువనేశ్వర్‌కు ఉత్తర దిశలో 170 కిలో మీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడానికి కారణాలేమిటో ఇంత వరకు తెలియడం లేదు. ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య 290కి చేరిందని, గాయపడినవారి సంఖ్య 1,000 దాటిందని తెలుస్తోంది. ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న వెంటనే స్థానికులు మానవత్వంతో స్పందించి, అనేక విధాలుగా అధికారులకు సహాయపడ్డారు. గాయపడినవారికి చికిత్స చేయడానికి రక్తం అవసరం అవుతుంది కాబట్టి, బాలాసోర్‌లోని ఆసుపత్రులకు వెళ్లి రక్తదానం చేయడానికి వందలాది మంది బారులు తీరారు. ఆసుపత్రుల్లో చేరిన క్షతగాత్రుల ఆర్తనాదాలు ఓవైపు, రక్తదానం చేయడానికి వచ్చినవారిలో ఉప్పొంగుతున్న మానవత్వం మరోవైపు, ఈ సన్నివేశాలను చూసినవారి హృదయం ద్రవిస్తోంది. బాలాసోర్ పరిసర ప్రాంతాల ప్రజలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నవారికి మాత్రమే కాకుండా వారి బంధువులకు కూడా సేవలందిస్తున్నారు. శుక్రవారం రాత్రి దాదాపు 2,000 మంది స్థానికులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి బాలాసోర్ వైద్య కళాశాల, ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. వీరిలో పోలీసు సిబ్బంది కూడా ఉన్నారు.

రాత్రి 500 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు ఒడిశా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ జెనా ట్వీట్ చేశారు. మరో 900 యూనిట్ల రక్తం నిల్వ ఉందని తెలిపారు. అత్యుత్తమ ప్రయోజనం కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేసినవారందరికీ ధన్యవాదాలు తెలిపారు. స్థాని కుల సహకారం గురించి బాధిత ప్రయాణికులు కూడా చెప్తున్నారు. స్థానికులు తమను ఎంతగానో ఆదుకున్నారని, తమ లగేజ్‌ను తిరిగి తమ వద్దకు చేర్చడానికి వారు చాలా శ్రమించారని చెప్తున్నారు.

# ఆర్థిక, రాజకీయ అండతో ప్రభుత్వ స్థలంలో ప్రైవేట్ నిర్మాణం


(మొదటి పేజీ తరువాయి)

గా పిలుస్తున్నారు.

## అనువంశిక దర్మకర్తలు ఎవరు లేరు

ఈ సత్రానికి అనువంశిక దర్మకర్తలు ఎవరు లేరు. ఈ సత్రానికి దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ ఉత్తర్వుల ప్రకారం నెం.బి/2923/ 82 తేదీ.24-08-1982, నెం. బి/ 4086/89 తేది. 19/11/1990. వారసత్వయేతర ట్రస్ట్ బోర్డులు నియమించారు. ఈ మేరకు నియమించిన దర్మకర్తల మండలి కాల పరిమితి 1992 జనవరి 24 వ తేదీన ముగిసింది. ఆ తర్వాత సూపరింటెండ్ హోదాతో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పనిచేశారు. వంశపారంపర్య హక్కులు ఏ ఒక్కరికీ లేనందున అన్ని సామాజిక వర్గాల వారు సభలు, సమావేశాలు, ఉత్సవాలు, శుభకార్యాలు నిర్వహించేవారు.

జగిత్యాల రెవెన్యూ రికార్డులలో 1966-67 జగిత్యాల పహాని రికార్డులలో సర్వేనెంబర్ 1/ఇ.లో సర్దార్ సత్రం అని ఉంది. కాగా 1970-71 పహని రికార్డులలో 1990-91లో ఇదే సర్వే నెంబర్లు సర్దారు సత్రం అని వ్రాయబడి ఉన్నాయి. మున్సిపల్ రికార్డులలో 2-6-34 నుండి 2-6-44 వరకు పది నెంబర్లు అసెస్మెంట్ రిజిస్టర్లో కూడ సర్దారు సత్రం అని ఉన్నది. 2011-12 ఆర్థిక సం,, నుండి జగిత్యాల మున్సిపాలిటీకి బకాయి ఉన్నారు. మున్సిపల్ అసెస్మెంట్ రికార్డులలో 2010 కి ముందు " సర్దారు సత్రం " ఉన్న పేరును ఏలాంటి ఆధారాలు లేకుండానే, రాజకీయ వొత్తడులతో, "ఆర్యవైశ్య భవనం" గా ప్రోసిడింగ్ నెం: ఏ /1/452/2010 మేరకు 26-10-2010 రోజున అప్పటి మున్సిపల్ అధికారులు మార్పిడి చేసారు.



కమీషనర్, పురపాలక సంఘ కార్యాలయ ... గారి ప్రొసిడింగులు

...1/452/2016 తేదీ:09-12-2016

ఉపస్థితి: శ్రీ ఎ.మారుతి ప్రసాద్, కమీషనర్

విషయము:- జగిత్యాల పురపాలక సంఘం - రెవెన్యూ విభాగము- ఇనెం:2-6-32 నుండి 2-6-44 వరకు మెటేషన్‌ను రద్దు చేయుట - గురించి

నిర్దేశ్యము:- 1) ఈ కార్యాలయ ప్రొసిడింగ్ నెం.ఎ1/452/2010, తేది:26-10-2010.
2) జి.ఓ.ఎం.ఎస్.నెం.303, తేది:26-02-2009.
3) ఈ కార్యాలయ లేఖ నెం.ఎ1/3752/2016, తేది:19-02-2016
4) పట్టణ ఆర్యవైశ్య సంఘం, జగిత్యాల గారి లేఖ తేది: 27-02-2016

-0-

పై విషయ నిర్దేశములను పురస్కరించుకొని తమరికి తెలియచేయునది ఏమనగా, నిర్దేశ్యము (1) ద్వారా ఇనెం:2-6-32 నుండి 2-6-44 వరకు "ఆర్య వైశ్య భవనం" గా తేది:26-10-2010 రోజున పేరుమార్పిడి చేయడం జరిగినది. ఇట్టి విషయములో పలు అభ్యంతరములు వచ్చినందున,

పై నిర్దేశ్యము (2)లోని జి.ఓ.ఎం.ఎస్. నెం.303 యందు ఎక్కడ "ఆర్యవైశ్య భవనంగా" పేరు మార్పిడి చేయమని లేనందున, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టము 1965 నిబంధనల ప్రకారముగా 2-6-32 నుండి 2-6-44 వరకు ఉన్నటువంటి ఆస్తియాజమాన్య హక్కును రద్దు పరుచుచూ తిరిగి "సర్దార్ సత్రం"గా పేరు మార్పు చేయనైనది. ఇట్టి విషయములో ఏదైనా తగాదాలున్నచో చట్ట ప్రకారము కోర్టు ఉత్తర్వులను పాటించవలసి ఉండును.

కమీషనర్,
జగిత్యాల మున్సిపాలిటి.

దీని ప్రతి
1) శ్రీయుత కమీషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, టి.ఎస్., హైదరాబాద్ గార్కి
2) శ్రీయుత రీజనల్ డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ టౌన్ & కంట్రీ ప్లానింగ్, వరంగల్ గార్కి
3) శ్రీయుత జిల్లా కలెక్టర్, జగిత్యాల గార్కి
4) శ్రీయుత సబ్ కలెక్టర్, జగిత్యాల గార్కి
5) శ్రీయుత అసిస్టెంట్ కమీషనర్, ఎండోమెంట్ డిపార్టుమెంట్, కరీంనగర్ గారి
6) శ్రీయుత ప్రెసిడెంట్, పట్టణ ఆర్యవైశ్య సంఘం, జగిత్యాల గారి
7) శ్రీ మగ్గిడి గంగాధర్, జగిత్యాల గార్కి
8) దీని ప్రతి మున్సిపల్ బిల్ కలెక్టర్ ( ) గారికి ఇవ్వనైనది.

ఈ విషయంలో పలు ఊరు నాయకులు, ప్రజా సంఘాల నుండి అభ్యంతరాలు వచ్చినందున. పురపాలక సంఘం కార్యాలయ ప్రొసిడింగ్ ఏ/452/ 2016 తేదీ 9-12-2016 రోజున, అప్పటి కమీషనర్ మారుతీ ప్రసాద్ ఉత్తర్వులు ఇస్తూ జీవో.303 యందు ఎక్కడ ఆర్యవైశ్య భవనంగా పేరు మార్పిడి చేయమని లేనందున ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘ చట్టం 1965, నిబంధనల ప్రకారం 2-6-34 నుండి 2-6-44 వరకు ఉన్నటు వంటి ఆస్తి యజమాని హక్కును రద్దు చేస్తూ తిరిగి "సర్దార్ సత్రం" గా పేరు మార్పిడి చేశారని, అయిన కొంత మంది పెత్తందార్లు తమ రాజకీయ బలంతో ఆ స్థలాన్ని ఆక్రమించుకొన్నారని జయశ్రీ తన ఫిర్యాదులో పేర్కొంది.

## రికార్డులలో "సర్దార్ సత్రం" వ్యవహారంలో "వైశ్య భవన్"

సర్దార్ సత్రం అని రికార్డులలో ఉన్నా, ఎవరి అనుమతి లేకుండా అక్కడ ఉన్న సర్దార్ సత్రం కూల్చి వేసి, తిరిగి అక్టోబర్ 2022 లో ఆర్యవైశ్య సంఘ అద్యక్షుని పేర, టీస్-బి పాస్ ద్వారా, నూతన నిర్మాణం సర్దార్ సత్రం ఆవరణలో నిర్మించడానికి దరఖాస్తు చేసుకోగా, అప్పటి కమీషనర్ గంగాధర్, రికార్డులను పరిశీలించి ప్రాజెక్ట్ టైటిల్ ఆర్యవైశ్య సంఘం అని తెలిపే విధంగా యాజమాన్య హక్కు పత్రం సమర్పించలేదని మరియు ప్రతిపాదిత స్థలం పురపాలక రికార్డులలో ఇంటి నెంబర్ 2-6-32 నుండి 2-6-44 వరకు సర్దార్ సత్రం ఉంది అని పేర్కొంటూ, నిర్మాణ అనుమతిని తిరస్కరించారని ఆమె తెలిపారు.

సైట్ ఇన్స్పెక్టర్ గా వ్యవహరించిన రెవెన్యూ అధికార సైతం ప్రతి పాదిత స్థలానికి సంబంధిచిన రిజిస్ట్రేషన్ పత్రాలు, లింక్ పత్రాలు సమర్పించలేదని, రెవెన్యూ రికార్డులలో ప్రభుత్వ భూమిగా పేర్కొన బడి ఉందని రిమార్కులలో పేర్కొన్నారు. అన్ని రికార్డులలో అది సర్దార్ సత్రమని, ప్రభుత్వ స్థలంగా సూచించినప్పటికీ కూడ ఇప్పుడు అక్కడ భవన నిర్మాణాలకు సంబంధించిన మెటీరియల్ తీసుకు వచ్చి,ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా పనులు మొదలు పెట్టుతున్నారని జయశ్రీ ఆరోపించింది.

## అధికార పార్టీ అండదండలతో, ధన, రాజకీయ బలంతో

సర్దార్ సత్రం ఆనాడు అందరి సహకారంతో, పట్టణంలో ఒక సమావేశ మందిరం ఉండాలనే సదుద్దేశ్యంతో నిర్మించారని, ఈ స్థలం అన్ని వర్గాలకు సంబంధించినదని, ఇది ఏ ఒక్క వర్గానికి చెందినది కాదని, జీవో 303 లో 30/87 నుండి మినహాయింపు ఇచ్చినా, అది ఆర్యవైశ్య భవనమని ఎక్కడా పేర్కొనలేదని, ఆర్యవైశ్య సంఘం వారు సర్దార్ సత్రం నిర్వాహణ చూసుకొంటున్నారు, కాబట్టి వారు వారి కమ్యూనిటీ నుండి కొత్తగా నిధులు సేకరించుకోవచ్చని మాత్రమే ఉందని ఆమె తెలిపారు. కానీ అధికార పార్టీ అండదండలతో, ధన, రాజకీయ బలంతో ఒక వర్గం వారే ఆక్రమించుకొని ఆక్రమనలకు పాల్పడుతున్నారని, కావున దీనిని ఒక వర్గం వారికి కాకుండా అన్ని వర్గాల వారికి అనుభవించే విదంగా చర్యలు తీసుకోవాలని, జగిత్యాల పట్టణ అన్నీ వర్గాల ప్రజలందరి పక్షాన కోరుతున్నట్లు ఆమె పేర్కొన్నారు.

సర్దార్ సత్రానికి సంబందించిన అన్నీ హక్కు పత్రాల రికార్డులను పరిశీలించి, తప్పు చేసిన అదికారులపైన చర్యలు తీసుకోవాలని, అన్నీ వర్గాలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ, నూతన టస్ట్ బోర్డ్ ను ఏర్పాటుచేయాలని, అంతవరకు అక్కడ నిర్మాణాలను అపాలని ఆమె కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

## కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లో

# 120 మంది ఏపీ వాసులు

**మొదటిపేజీ తరువాయి..**

ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదంలో మరణించిన వారి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదంతో కలత చెందాను. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. క్షత గాత్రులు త్వరగా కోలుకోవాలి. రైల్వే మంత్రితో మాట్లాడి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశంలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

బాధితులకు అన్ని విధాలా సహాయం అందజేస్తున్నాము' అని ప్రధాని ట్వీట్ చేశారు. ఒడిశా రైలు ప్రమాద ఘటనతో 18 రైళ్లను తాత్కాలికంగా రద్దు చేసినట్లు అధికారులు వెల్లడించారు. మరో 33 రైళ్లను దారి మళ్లించినట్లు తెలిపారు. 12837 హౌరా-పూరీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 12863 హౌరా-బెంగళూరు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 12839 హౌరా-చెన్నై మెయిల్ రద్దు చేసినట్లు అధికారి తెలిపారు. 12895 హౌరా-పూరీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 20831 హౌరా-సంబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్, 02837 సంత్రాగచ్చి-పూరీ ఎక్స్‌ప్రెస్‌లను కూడా రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. బెంగళూరు-హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, షాలిమార్-చెన్నై సెంట్రల్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ , గూడ్స్ రైలు ప్రమాదానికి గురై233 మంది మరణించగా 900 మందికి పైగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. మృతుల కుటుంబాలకు రైల్వేశాఖ పరిహారం ప్రకటించింది. మృతులకు రూ.10 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.2 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.50 వేలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఇందులో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ క్షతగాత్రులను పరామర్శిం,ఆరు. మరో వైపు మృతుల్లో బెంగాల్ కు చెందిన వారు ఎక్కువగా ఉండటంతో సీఎం మమతా బెనర్జీ సంఘటనా స్థలానికి చేరుకుని పరామర్శిస్తారని ఆ పార్టీ ఎంపీ డోలాసేన్ తెలిపారు.

# సిగ్నలింగ్ సిబ్బంది నిర్లక్ష్యం..!

**మొదటిపేజీ తరువాయి..**

కోరమండల్ ఎక్స్‌ప్రెస్ వాటిని ఢీ కొట్టింది. రెండు రైళ్లు సమాన వేగంతో ముందు కదలడం.. ప్రమాదం పెద్దదవడానికి కారణమైందని భావిస్తున్నారు. దీంతో రెండు రైళ్లకు చెందిన బోగీలు, కొన్ని పక్కకి ఒరిగిపోగా, మరికొన్ని గూడ్స్ రైలుపై పడినట్లు, అక్కడికి వెళ్లిన బృందం పరిశీలన తేలినట్లు తెలుస్తోంది. కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లో తెలుగువారు సుమారుగా 178 మంది ఉన్నట్లు రైల్వే అధికారులు గుర్తించారు. ఇందులో ఎంతమందికి గాయాలయ్యాయి? ఎవరైనా మృతి చెందారా? ఎవరెవరికి ఏం జరిగింది? అనే విషయాలు ఇంకా తెలియాల్సి ఉంది.ఇదిలావుంటే కోరమాండల్, యశ్వంత్‌పూర్ రైళ్లలో రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికుల జాబితా విడుదల చేసింది.కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌లో రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికుల సంఖ్య : 1257 మంది కాగా, యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌లో రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికుల సంఖ్య : 1039 మంది అని గుర్తించారు. ప్రమాదస్థలిలో పరిస్థితి చూస్తే మృతుల సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉంది. ఒడిశారైలు ప్రమాదంలో మృతుల సంఖ్య 300కు పెరిగే ఛాన్స్ ఉంటదంటున్నారు. చనిపోయిన వారిలో ఎక్కువ మంది తమిళ ప్రయాణికులుగా గుర్తించారు. వెయ్యి మందికి పైగా ప్రయాణికులకు గాయాలు అయ్యాయి. 2 రైళ్లలో తెలుగువాళ్లు 200 మంది ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. కోరమాండల్ రిజర్వేషన్ జాబితాలో పలువురు తెలుగువాళ్లు ఉనట్లు సమాచారం. భువనేశ్వర్, కటక్ ఆస్పత్రుల్లో గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. విపత్తుల సంస్థ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ 24/7 ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ నెంబర్స్ 1070, 112, 1800 4250101 గల్లంతైనవారి ఆచూకీ కోసం 8333 9050 22 నెంబర్‌కు.. ఫోన్ చేసి తెలుసుకోవచ్చు. ప్రయాణికుని ఫోటో, ఇతర వివరాలు వాట్సాప్ చేయాని ఏపీ విపత్తుల సంస్థ తెలిపింది. పోలీస్ శాఖతో సమన్వయ పరుచుకుని వివరాలు తెలియజేస్తామని ఏపీ విపత్తుల సంస్థ తెలిపింది.



## ఎయిర్ టెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలి

**రాయికల్ జూన్ 03 (ప్రజామంటలు):** ఎయిర్ టెల్ టవర్ నిర్మాణాన్ని ఆపివేయాలని మండలంలోని మైతాపూర్ గ్రామానికి చెందిన పలువురు రైతులు తహసిల్దార్ అబ్దుల్ ఖయ్యూం కు పిర్యాదు చేశారు. రాగుల లింగారెడ్డి అను వ్యక్తి చుట్టుపక్కల భూములు కలిగిన వారికి సమాచారం తెలుపకుండా, తమ నుండి నిరభ్యంతర పత్రము పొందకుండా గ్రామపంచాయతీ అనుమతి లేకుండా అతి రేడియేషన్ కలిగిన ఎయిర్ టెల్ టవర్ నిర్మాణాన్ని చేపట్టినారని సంబంధింత టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని పంచాయతీ కార్యదర్శికి, ఎంపీడీవోకు ఫిర్యాదు చేసినప్పటికీ నిర్మాణ పనులు చేస్తున్నారని టవర్ నిర్మాణం వల్ల రేడియేషన్ ప్రభావంతో ఆరోగ్యంపై, పక్షులపై కూడా ప్రభావం పడే అవకాశం ఉన్నందున టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ములుకనూర్ ఏఎస్ఐ సంపత్‌కు ఉత్కృష్ట అవార్డు

**భీమదేవరపల్లి జూన్ 02 (ప్రజా మంటల):** పోలీస్ విధుల్లో ఉత్తమ సేవలందించిన ముల్కనూరు పోలీస్ స్టేషన్ ఏఎస్సై సంపత్ కు ఉత్కృష్ట అవార్డు లభించింది. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా, శు



క్రవారం సీపీ రంగనాథ్ చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఏఎస్సై సంపత్ కు అవార్డు రావడం పట్ల కాజీపేట ఏసిపి శ్రీనివాస్, ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్ కుమార్, ముల్కనూరు ఎస్సై మహేందర్ అభినందనలు తెలిపారు.



**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ములుకనూరు సహకార గ్రామీణ పరపతి ఉ మార్కెటింగ్ సొసైటీ ఆవరణలో జాతీయ జెండాను సంఘ అధ్యక్షులు అల్లి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, సహకార జెండాను సొసైటీ జనరల్ మేనేజర్ మార్పాటి రాంరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు, కార్య వర్గ సభ్యులు, సంఘ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.**

## కొమిరెడ్డి రాములు జయంతి సందర్బంగా అన్నదానం

**కోరుట్ల టౌన్ జూన్ 03 (ప్రజామంటలు):** మాజీ ఎమ్మెల్యే సుప్రీంకోర్టు న్యాయవాది స్వర్గీయ కొమిరెడ్డి రాములు జయంతి సందర్భంగా కోరుట్ల



పాత మున్సిపల్ ముందు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుమారుడు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కొమిరెడ్డి రాములు బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏగ్యారపు మురళి, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కటకం చంద్రశేఖర్, ఎన్.ఎస్.యు.ఐ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సదుల వినయ్, నిజామాబాద్ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ ఎం.డి. రజాక్ నాయకులు సల్మాన్ తేజ పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందించిన బెజడి ట్రస్ట్

**నర్మెట జూన్ 03 (ప్రజామంటలు):** మండలంలోనీ ఆగపేట గ్రామంలోనీ యువతకు శనివారం రోజున బెజాడి ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడాకారులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేసిన భారతీయ జనతా పార్టీ నర్మెట్ట మండల అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సోక్కం



అనిల్ కుమార్ ,మండల స్పోర్ట్స్ కన్వీనర్ నక్క సంపత్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు బైరగోని శ్రీనివాస్, ఓ బి సి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి మధు, గ్రామ శాఖ అధ్యక్షులు రాజబోయిన జహంగీర్, కృష్ణ, రవి, కార్యక్రమంలో యూత్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# తైక్వాండో వేసవి శిక్షణ ముగింపు

### బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహణ

**జగిత్యాల జూన్ 03 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలో జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య భవనంలో వేసవికాలం తైక్వాండో శిక్షణ ముగింపు మరియు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ను నిర్వహించడం జరిగింది. ఈ వేసవికాలం శిక్షణ శిబిరం ను జగిత్యాల పట్టణంలోని దాదాపు 80 మంది విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ మున్సిపల్ ఇన్చార్జ్ చైర్ పర్సన్ గోలి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ మంచాల కృష్ణ వార్డ్ కౌన్సిలర్ బొడ్ల జగదీష్, ఆరుముల్ల పవన్, ఆర్యవైశ్య సంఘం కోశాధికారి పబ్బ శ్రీనివాస్ జగిత్యాల జిల్లా తైక్వాండో అధ్యక్షులు కోలా గంగారం, కరీంనగర్ జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి శ్రీగాధ సంతోష్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోచ్ లు రాజేందర్, రమేష్, షోయబ్, రమ్య, రాహుల్ పీయూష్, ఫౌజాన్, మదిహా, అధీత్ పాల్గొన్నారని జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి గందె సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో



జగిత్యాల పట్టణ చైర్ పర్సన్ మాట్లాడుతూ.... వేసవికాలంలో పిల్లలు సెల్ ఫోన్ లకు అలవాటు కాకుండా తైక్వాండో లాంటి ఒక మంచి విద్యను నేర్చుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. అలాగే మంచాల కృష్ణ మాట్లాడుతూ.... ఆర్యవైశ్య భవన్ లో గత కొన్ని సంవత్సరాలుగా తైక్వాండో శిక్షను ఇస్తున్న కోలా గంగారం, సంతోష్ ని ప్రత్యేకంగా అభినందిస్తూ సన్మానం చేశారు.

## పైడిమడుగులో అంగరంగ వైభవంగా రైతు దినోత్సవం

### పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

### పంచె కట్టులో అదనపు కలెక్టర్

**కోరుట్ల టౌన్ మే 03 (ప్రజామంటలు):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లోభాగంగా రైతు దినోత్సవం వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు పాల్గొన్నారు. ముందుగా మాధాపూర్ గ్రామం నుండి 1000 మంది రైతులు భారీ ర్యాలీ తో



పైడిమడుగు గ్రామంలో నిర్వహిస్తున్న రైతు వేదిక వద్దకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు మాట్లాడుతూ.... రైతే ఈ దేశానికి వెన్నెముక రైతు సుఖ సంతోషాలతో ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లోని బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను అన్నివిధాలా ఆదుకుంటుందని ఇందుకు నిదర్శనం ఏ రాష్ట్రములో లేని విధంగా రైతు బంధు, రైతు భీమా పతకాలతో తెలంగాణ లో రైతును రాజును చేశాయని అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తూ దేశం లోనే అగ్రగామి రాష్ట్రంగా వెలుగొందుతుందని పేర్కొన్నారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని అదేవిధంగా పండించిన పంటకు మద్దతు ధర అందిస్తుందని మనకు అన్నం పెట్టె రైతును ఆదుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మకరంద మాట్లాడుతూ తెలంగాణ



రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని ప్రభుత్వం, అధికారుల సూచనలు పాటిస్తూ కాలానుగుణంగా వచ్చే వ్యవసాయ పద్ధతులు అనుసరిస్తూ మంచి దిగుబడి పొందాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో అదనపు కలెక్టరు పంచె కట్టులో అందరి దృష్టిని ఆకర్శించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో వినోద్ కుమార్, డీఎస్పీ రవీందర్ రెడ్డి, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య సర్పంచుల ఫోరమ్ జిల్లా గౌరవ అధ్యక్షులు, మాధాపూర్ సర్పంచ్ దారిశెట్టి రాజేష్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు చీటీ వెంకట్రావు, సర్పంచులు దమ్మ భీమా రెడ్డి, రాజ నర్సు, రాజ నర్సయ్య, ఎంపిటీసీలు మాధురి, గోపాల్, కృష్ణా రెడ్డి మరియు కోరుట్ల ఎంపిడీవో పి. నీరజ మండల వ్యవసాయ అధికారిని నాగమని, పశువైద్య కళాశాల డీన్ మాధవరావు నాయకులు, రైతులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## ఎడ్లబండ్ల ర్యాలీలు ఉత్తమ రైతులకు సన్మానం

### సన్మానించిన మార్కెట్ చైర్మన్ హన్మాండ్లు, ప్రజాప్రతినిధులు

### చందోలిలో ఎడ్లబండ్ల ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, రైతులు

### ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

**గొల్లపల్లి జూన్ 03 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గొల్లపెల్లి మండలంలో రైతు దినోత్సవ వేడుకలనుమండల వ్యవసాయ శాఖ



ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు చందోలి, రాఘవపట్నం, శ్రీరాములపల్లి తిరుమలపూర్ (పీడీ), వ్యవసాయ శాఖ క్లస్టర్ గ్రామాల్లోని రైతు వేదికల వద్ద రైతు దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారాలు, బిఆర్ఎస్ నాయకులు, రైతులు, ఎడ్లబండ్లు, బైక్ ర్యాలీలు నిర్వహించి రైతు వేదికల వద్దకు తరలి వెళ్లారు. తెలంగాణ రాష్ట్ర సాధనలోని ఘట్టాలను ,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన ఆట పాటలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా



ఆకట్టుకున్నాయి. దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఉత్తమ రైతులకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో గొల్లపల్లి సింగిల్ విండో చైర్మన్, సింగిల్ విండోల ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ సుంకిశాని రాజసుమన్ రావు, ఎంపీపీ శంకరయ్య ,వైసీపీ సత్తయ్య, జెడ్పిటిసి జలంధర్, ఏఎంసీ చైర్మన్ హన్మాండ్లు, వైస్ చైర్మన్ లింగారెడ్డి, ఉప సర్పంచ్ మారం రాజశేఖర్, బిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు రమేష్, బాబు పట్టణ శాఖ అధ్యక్షుడు జలంధర్, సర్పంచ్ ల ఫోరం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎరవెని రమేష్, అలిశెట్టి రవీందర్, సర్పంచ్ రాగం శంకరయ్య, ఉప సర్పంచ్ అంజి, తాహసిల్దార్ మధు, ఎంపీడీవో నవీన్ కుమార్, ఏవో కరుణ, బీఆర్ఎస్ యూత్ మండల శాఖ అధ్యక్షుడు రవీందర్, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు చందు, ఆయా గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ పట్టణ అధ్యక్షులుగా గుడిసె వెంకట రాజం యాదవ్

**జగిత్యాల జూన్ 03 (ప్రజామంటలు):** జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పలుమారు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యం లో జగిత్యాలలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా పట్టణ అధ్యక్షులుగా గుడిసె వెంకట రాజం యాదవ్ ఏక గ్రీవంగా ఎన్నిక ఆయ్యారు. జిల్లా నియోజకవర్గ ఇంచార్జి గా చిర్రం ప్రకాష్ యాదవ్, జగిత్యాల జిల్లా రూరల్ మండలం అధ్యక్షులుగా గడ్డి మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా గంగుల రాజ కొమురయ్య యాదవ్, ఉపాధ్యక్షులు చేకుంట శ్రీ కాంత్ యాదవ్, పుల్లే మల్లయ్య యాదవ్, రూరల్ మండల యూత్ అద్యక్షులు పల్ల దిలీప్ యాదవ్ ఏక గ్రివంగా ఎన్నికయ్యారు. ఇందులో జిల్లా ప్రధనకార్యదర్శి గణవేణి మల్లేష్ యాదవ్ జిల్లా ఉపా ధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్ లను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారిని కుల బంధువులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో ఎరవేని లక్ష్మణ్ యాదవ్, చెరుకు మనోహర్ యాదవ్, పాక మల్లేష్ యాదవ్, పరుమల మల్లేష్ యాదవ్, ఎడ్ల మల్లికార్జున్ యాదవ్ జిల్లా యాదవ్ లు పాల్గొన్నారు.





## రాయికల్ పురపాలక సంఘంలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

**రాయికల్ జూన్ 03 (ప్రజామంటలు):** రాయికల్ పురపాలక స౦ఘ౦ భవన ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో బాగ౦గా మున్సిపల్ చైర్మెన్ మోర హన్మా౦డ్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చేర్పర్సన్ గ౦ద్ర రమాదేవి, మున్సిపల్ కమిషనర్ గ౦గుల స౦తోష్ కుమార్, కౌన్సిలర్ లు అనురాధ, అన్వరి బేగం, సాయి కుమార్, కా౦తరావు, మహేష్ గౌడ్, తురగ శ్రీధర్ రెడ్డి, మహేందర్, కో ఆప్షన్ సభ్యులు, వ్యాపారులు పిప్పరి జగన్, జనార్ధన్, గ౦గాదర్, రమేష్, సత్యనారాయణ, శ్రీనివాస్, గణేష్ బిఆర్ యస్ రాయికల్ పట్టణ అధ్యక్షులు ఇ౦త్యాజ్, నాయకులు అచ్యుత రావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోరమండల్ ఎక్స్ ప్రెస్ ఘోర రైలు ప్రమాదం

### మృతులకు నివాళులర్పించిన బిజెపి

**జనగామ జూన్ 03 (ప్రజామంటలు):** ఒడిశాలో జరిగిన కోరమండల్ ఎక్స్ ప్రెస్ ఘోర రైలు ప్రమాదంలో మరణించిన వారికి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్ రెడ్డి మాట్లాడుతూ.... ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదం వలన ఎంతోమంది ప్రాణాలు



కోల్పోవడం బాధాకరమని, వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం తప్పకుండా వారి కుటుంబాలను ఆదుకుంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్, శివరాజ్ యాదవ్, సంపత్, పెద్ద జగదీష్, పానుగంటి శ్రీనివాస్, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు, నిరుద్యోగులకు న్యాయం చేయలేని ప్రభుత్వం

**జనగామ జూన్ 03 (ప్రజామంటలు):** ప్రభుత్వం విద్యార్థులకు నిరుద్యోగులకు న్యాయం చేయలేక పోయిందని జనగామ జిల్లా 29వ వార్డులో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు తారిక్ ఇలాహి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి జానీ మియా (ముస్తఫా) ఎండి గౌస్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జనగామ జిల్లాలో ప్రభుత్వ డిగ్రీ, మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలతో పాటు అన్ని వసతులతో కూడిన కళాశాలలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. జనగామ జిల్లా




ఏర్పడిన తర్వాత జిల్లాలో ఒక మంత్రి ఉన్న మార్పు లేదని, జిల్లాలో ఉన్న ఏకైక మైనారిటీ హాస్టల్లో కూడా టిఆర్ఎస్ నాయకులు పేద మధ్యతరగతి విద్యార్థులకు సహాయం చేయాల్సి అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి మంతపురి ప్రభు కిరణ్, ముఖ్య నాయకులు మజర్, రాజేష్, అజయ్, శానవాజ్, ఆష్షన్ బాబా, అఖిల్, అమీర్, సోను, ఫైజల్, మోవెజ్ సయ్యద్, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద భీమా చెక్కు అందజేత

**ధర్మపురి జూన్ 03 (ప్రజామంటలు):** రైతు దినోత్సవం సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యుడు అయిన పూదరి గంగాదర్ బైక్ ఆక్సిడెంట్ లో చనిపోగా నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ




ద్వారా వచ్చిన లక్ష రూపాయల ప్రమాద బీమా చెక్కును గౌరవ సాంఘిక సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ అయ్యోరి రాజేష్, ఎంపీపీ ఎడ్ల చిట్టిబాబు, జెడ్పీటీసీ బత్తిని అరుణ, మున్సిపల్ చైర్మన్ సంగి సత్తెమ్మ సహకార బ్యాంక్ మేనేజర్ సుద్దాల శ్రీనివాస్, ఫ్యాక్స్ సిఈవో అయ్యోరి రాజేష్ పాల్గొన్నారు.

# మెడల్స్ గంగలో విసిరేసినా చలనం రాదేమో..!

మహిళలకు అండదండలు లేవని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మరోమారు నిరూపించుకుంది. ప్రపంచ వ్యాప్తంగా దేశ కీర్తిపతాకన ఎగురేసిన మహిళా రెజ్లర్ల విషయంలో అనుసరిస్తున్న వైఖరి మోడీ లేదా బిజెపి ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్టగా చూడాలి. తప్పు ఎవరిదైనా ఓ బిజెపి ఎంపి తమపట్ల అసభ్యంగా ప్రవర్తించాడని, లైంగిక వేధింపులకు గురి చేశాడని ఎలుగెత్తి నెత్తీ నోరు మొత్తుకుంటున్నా..చీమకుట్టినట్లు కూడా లేదు. కనీసం మహిళా ఎంపిలు కూడా వారిపట్ల సానుభూతి చూపడం లేదు. నిజానికి ఇది చిన్న సమస్య కాదు. దేశం తలదించుకునే సమస్య. తమ పతకాలను గంగలో విసిరి పారేస్తామన్నా ప్రభుత్వంలో చలనం కానరావడం లేదంటే..ఇంతకన్నా అవమానం మరోటి ఉండబోదు. బిజెపి ఎంపి బ్రిజ్‌మోహన్ ఇక్కడ దోషి. ఆయన రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు కావడమే అసలు సమస్య. ఈ విషయంలో రెజర్ల ఆరోపణల్లో నిజానిజాలు వెలికి తీయాలి. కానీ అలా జగరడం లేదు. కనీసం వారిని చర్చలకు పిలిచి..సానుకూలతను వ్యక్తం చేయాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బరితెగించిన పాలనకు ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. నెలల తరబడి మహిళలు ఆందోళన చేస్తుంటే చేష్టలుడిగిన పాలకులు, ఎంపిలు ఢిల్లీలో చోద్యం చూస్తున్నారు. మహిళా మంత్రులుగా ఉన్న నిర్మలా సీతారామన్,స్మృతి ఇరానీ లాంటి వారంతా వారిని కలసి సమస్య గురించి ఆరాతీసి వుంటే గగౌరవం పెరిగేది. కానీ అలా జరగలేదు. బేటీపడావో..బేటీ బచావో అంటున్న మోడీ కూడా ఈ సమస్యను చిన్నదిగానే చూశారు. ఇంతకన్నా రాక్షసత్వం మరోటి ఉండదు. మహిళా రెజ్లర్లను పిలిచి ముందుగా వారు ఆందోళన విరమించేలా చేసి...

నిజానిజాలు వెలికితీసివుంటే ప్రభుత్వ సచ్ఛీలత బయటపడేది. ఇకపోతే వారికి అన్ని వర్గాల నుంచి క్రమంగా మద్దతు పెరుగుతోంది. తాజాగా క్రికెటర్లు కూడా పూర్తి మద్దతు ప్రకటించారు. ఇకపోతే ఇటీవల పార్లమెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా వారు ఆందోళనకు దిగి తమ సయస్య తీవ్రతను తెలియచేసే ప్రయత్నం చేశారు. అయితే మహిళా రెజ్లర్లపై రాజధాని ఢిల్లీ వీధుల్లో పోలీసుల కిరాతకం బిజెపి ప్రభుత్వ నిరంకుశానికి పరాకాష్టగా నిలచింది.

మన ప్రజాస్వామ్యానికి దేవాల యంగా అభివర్ణించే నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్సవం రోజున రెజ్లర్లపై దమనకాండకు దిగింది. తమను లైంగికంగా, మానసికంగా వేధించిన బిజెపి పార్లమెంట్ సభ్యుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోమనడమే రెజ్లర్లు చేసిన నేరం. బ్రిజ్ భూషణ్‌పై చర్యల కోసం ఐదు వారాలుగా ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద రెజ్లర్లు సత్యాగ్రహ దీక్ష చేస్తున్నారు. మోడీ సర్కారు స్పందించక పోవడంతో నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్సవంనాడు 'మహిళా మహా పంచాయత్'కు పిలుపు నిచ్చారు. పార్లమెంట్‌కు మార్చ్‌గా వెళుతున్న రెజ్లర్లను పోలీసులు బలవంతంగా అడ్డుకొని మహిళలని కూడా చూడకుండా రోడ్లపై ఈడ్చిపారేశారు. ఎక్కడికక్కడ బస్సుల్లోకి ఎత్తిపడేసి వాహనాల్లో కుక్కి పోలీస్ స్టేషన్లకు తిప్పారు. అరెస్టులు చేసి..అక్రమ కేసులు బనాయించారు. బిజెపి ప్రభుత్వ పైశాచికంపై వినేశ్ ఫోగాట్ వంటి వారు

కన్నీరు పెట్టుకున్నారు. రెజ్లర్ల ఆందోళనకు మద్దతుగా నిలిచిన ప్రజాసంఘాలకు చెందిన మహిళా నేతలను,రైతు నాయకులను ఢిల్లీ సరిహద్దులు మూసేసి మరీ



అడ్డుకున్నారు.ఇంతకన్నా దారుణం.. దౌర్భాగ్యం మరోటి ఉండదు. ఆందోళన చేయడమే నేరమన్నట్లుగా పరిస్థితి కనిపించింది. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షునిగా ఉన్న సమయంలో బ్రిజ్ భూషణ్ మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించారన్న అభియోగం విషయంలో వారు గట్టిగానే నిలబడ్డారు. అటువంటి ఆరోపణలొచ్చిన వెంటనే బాధ్యత

గల ప్రభుత్వమేదైనా దర్యాప్తు చేసి నిందితుడిని శిక్షించాల్సింది. కానీ అలా జరగలేదు. తమకు న్యాయం చేయాలని ఏప్రిల్ 23 నుంచి రెజ్లర్లు ఢిల్లీలో ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పట్టించుకోవడంలేదని వారి ఆందోళనలు చూస్తే అర్థం అవుతోంది. దేశానికి పతకాలు సాధించిన క్రీడాకారులు రోడ్డున పడ్డారన్న బాధ ఏ కోశాన కనిపించడం లేదు. రెజ్లర్ల పోరాటానికి వివిధ వర్గాల నుంచి క్రమేపి మద్దతు పెరుగుతోంది. బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలంటూ 1,150 మందికి పైగా మేధావులు ప్రధానికి లేఖ రాశారు.

మూడు నల్ల వ్యవసాయ చట్టాల రద్దు కోసం ఢిల్లీ సరిహద్దుల్లో ఏడాదికిపైగా రైతులు నిర్వహించిన వీరోచిత పోరాటం మాదిరి రెజ్లర్ల ఆందోళన రూపుదిద్దుకుంటోంది. ఎంతగా నిర్బంధం అమలు చేసినా తమ పోరాటం ఆగదని రెజ్లర్లు ప్రకటించి మొక్కవోని దీక్ష కనబర్చడం కంటనీరు పెట్టిస్తోంది. ప్రజాస్వామ్యం, మహిళలు, గగౌరవం, భారత సంస్కృతీ సంప్రదాయాల గగురించి గొప్పలు చెబుతున్న ప్రధాని మోడీవన్నీ వాగాడంబరాలే అని తేలింది.

మహిళా రెజ్లర్లపై పోలీస్ దౌర్జన్య కాండకు తోడు.. బిజెపి ఎంపి పట్ల చర్యలు తీసుకునే ప్రయత్నం కానరావడం లేదు. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కు రాజ్యాంగం పౌరులకు కల్పించింది. భావ ప్రకటనా స్వేచ్ఛ ఇచ్చింది. మహిళా రెజ్లర్లు తమను వేధించిన ఎంపి.ని అరెస్టు చేయమంటుండగా, నిందితుడిని వెనకేసుకుని వస్తున్న బిజెపి ఇక మహిళలకు న్యాయం

చేస్తుందని అనుకోవడం భ్రమ. రెజ్లర్లను లైంగికంగా వేధించే హక్కు బ్రిజ్ భూషణ్‌కు దఖలు పర్చినట్లుగా ఉందా అనుమానాలు కలుగుతున్నాయి.

ప్రజాస్వామ్యంలో నిరంకుశత్వం చెల్లదు. లైంగిక వేధింపులకు పాల్పడ్డ ఎంపి బ్రిజ్ భూషణ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజాస్వామ్యం గురించి మోడీ గొప్పలు చెప్పడం మాని అసలు నిజాలు కనుక్కోవాలి. మరోవైపు డబ్ల్యూఎఫ్‌ఐ చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరన్ సింగ్‌ను అరెస్ట్ చేయాలంటూ రెజ్లర్ల చేస్తోన్న ఆందోళనకు క్రమంగా అన్ని వర్గాల మద్దతు లభిస్తోంది. ఇప్పటికే ప్రపంచ రెజ్లింగ్ సమాఖ్య, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐవోసీ) రెజ్లర్లకు అండగా నిలవగా, తాజాగా 1983 వరల్డ్ కప్ హీరోస్ టీం కూడా వారికి మద్దతు తెలిపింది. ఢిల్లీ వేదికగా గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్న భారత మహిళా రెజ్లర్లకు 1983లో క్రికెట్ వరల్డ్‌కప్ గెలిచిన జట్టు మద్దతు ప్రకటించింది. ఢిల్లీలో భారతదేశపు ఛాంపియన్‌లు అయిన మహిళా రెజ్లర్లను మ్యాన్ హ్యాండిల్ చేసిన తీరును చూసి మేం చాలా వేదనకు, వ్యాకులతకు గురయ్యాం. ఎంతో కష్టపడి సాధించిన పతకాలను వారు గంగానదిలో పడేయాలనే ఆలోచనకు రావడం ఎంతో బాధపెట్టింది. ఎందుకంటే ఆ పతకాల్లో ఏళ్ల తరబడి చేసిన శ్రమ, త్యాగం, సంకల్పం దాగి ఉంటుంది. అంతేగాక వారు గెలిచిన పతకాలు వారికే కాదు, దేశానికే గర్వకా రణం. ఈ విషయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని వారు రెజ్లర్లను కోరుతూనే...తమ పూర్తిస్థాయి మద్దతు ప్రకటించారు. నిజానికి ఇప్పటికే ఆలస్యం అయ్యింది. ఇకనైనా ఉపేక్ష లేకుండా ప్రభుత్వం చర్యలకు దిగాలి. రెజ్లర్లకు స్వాంతన చేకూర్చాలి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## కృతజ్ఞత

చంద్రపురాన్ని మగధసేనుడు అనే రాజు పరిపాలిస్తున్నాడు. నిరంతరం సనాతన ధర్మ పరిరక్షణ కొసం కృషి చేస్తూ ఎంతో ధర్మ బద్ధంగా పాలన సాగిస్తుండేవాడు.ఆయన పాలనలో దేశంలో శాంతి భద్రతలు సుస్థిరంగా వుండడం వలన ప్రజలు ఏ చీకూ చింతా లేకుండా జీవిస్తుండేవారు.

అయితే రాజుకు తన దర్బారులోని ముఖ్యుల ప్రవర్తనలో ఒక విషయం నచ్చేది కాదు. వారంలో ఒకరోజు తన అంతరంగిక సమావేశ మందిరంలో ముఖ్యమైన సమాలోచనలు పూర్తయ్యాక షడ్రోసోపేతమైన విందు వుండేది. రాకుగారి హొదాకు తగ్గట్టుగా ఏర్పాటు చేయబడిన ఆ విందులో పాల్గొని కడుపారా తినేందుకే తన మంత్రివర్గ సహచరులు మొగ్గు చూపేవారు.

అందులో వడ్డించబడే ఆహార పదార్థాల సంఖ్య,, వాటి నాణ్యత పెరుగుతున్న కొద్దీ వారికి సమాలోచనలపై ఆసక్తి తగ్గిపోతుండేది. ఎప్పుడు సమావేశం పూర్తవుతుందా, ఎప్పుడు తిండి మీద పడదామా అని వారు ఎదురు చూసేవారు.రాజుగారు భోజనం ముందు రాజగురువు చేత ప్రార్ధన చేయించేవారు. ఆ సమయంలో ఒక్క రాజుగారు భక్తిపూర్వకంగా చేతులు జోడించి కళ్ళు మూసుకొని ప్రార్ధన శ్రద్ధతో ఆలకిస్తుంటే ఇతరులు ముసి ముసి నవ్వులు నవ్వుకోవడం, విందులో వడ్డించబోయే పదార్థాల వైపు ఆశగా చూడడం చేసేవారు.



రాను రాను వీరి ప్రవర్తన శృతి మించి రాగాన పడుతుండడం వలన వీరి ప్రవర్తనలో ఎలాగైనా మార్పు తీసుకురావాలని మగధసేనుడు గట్టిగా నిర్ణయించుకున్నాడు. ఒక పౌర్ణమి నాడు రాజు రాజ ప్రసాదంలో అన్న ప్రసాదం ఏర్పాటు చేసాడు. రాజ్యంలో వున్న పేదవారికి మాత్రమే ఆహ్వానం అని చాటింపు వేయించారు. ఆ రోజు నిర్ధారిత సమయానికి వేలాది మంది పేదవారు అన్నప్రసాదానికి కోటకు చేరుకున్నారు. ఆ విందు పర్యవేక్షణకు వచ్చిన మంత్రివర్గ సహచరులు వారిని చూసి ఆశ్చర్యపోయారు. అందులో ఒక్కరికి సరైన దుస్తులు లేవు. స్నానపానాదులు, తైలసంస్కారం కూడా లేకపోవడం వలన వారి శరీరాల నుండి దుర్గంధం వ్యాపిస్తోంది.

విందు ప్రారంభం సూచనగా గంట వాయించారు. అంతే, రాజాజ్ఞ కోసం కూడా వేచి చూడకుండా, రాజగురువు చేస్తున్న ప్రార్ధనను కూడా ఆలకించకుండా పరుగులు తీస్తూ ఆహార పదార్థాల కోసం తోసుకోవడం ప్రారంభించారు. ఇక వడ్డించిన పదార్థాలను ఆపకుండా తినడం, మళ్ళీ మళ్ళీ వడ్డించుకోవడానికి పరుగులు పెట్టడం, ఆఖర్న తిన్న విస్తళ్ళను ఎక్కడ బడితే అక్కడ పారేసి చక్కా వెళ్ళిపోవడం ప్రారంభించారు. అక్కడే నిలబడిన రాజుకు , రాజ గురువుకు లేదా మంత్రివర్గ సభ్యులకు కనీసం నమస్కారాలు పెట్టకుండా, కృతజ్ఞతలు కూడా చెప్పకుండా విందు పూర్తయ్యేసరికి ఆ ప్రదేశం అంతా ఆహార పదార్థాలతో, ఇష్టారాజ్యంగా విసిరేసిన విస్తళ్ళతో జుగుప్స కలిగించే విధంగా తయారయ్యింది.

వారి ప్రవర్తనకు అగ్రహావేశాలకు గురైన మంత్రివర్గ సభ్యులు, కత్తులు దూసి వారిని శిక్షించడానికి బయలుదేరారు. కోతకు కాపలా వున్న రాజ భటులతో ద్వారాలు మూసి, వారిని బయటకు వెళ్ళనియ్యకుండా ఆపి, వారి చేతే ఆ ప్రదేశం అంతా శుభ్రం చేయించమని తీవ్ర స్వరాలతో ఆదేశాలు ఇచ్చారు.

వారిని చూసి మగధసేనుడు తనలో తాను నవ్వుకోసాగాడు. దానితో మంత్రులు " తమరి చిద్విలాసానికి కారణం ఏమైవుంటుంది మహరాజా?" అని అడిగారు.

" మీ ప్రవర్తనకు నాకు నవ్వు వచ్చింది. నిరక్షరాస్యులైన ఆ పేదవారికి ఏ పూటకాపూట అన్నం దొరకడమే గగనం. అనుక్షనం చాలీచాలని అన్నంతో అర్ధాకలి కడుపులతో పడుకునేవారికి ఇంతటి షడ్రోసోపేతమైన భోజనం దొరికితే ఆ విధంగా నియంత్రణ కోల్పోయి ప్రవర్తించడం సహజమే. అయితే మన రాజప్రసాదంలో జరిగే విందులో మన ప్రవర్తన ఇంతటి కంటే భిన్నంగా ఏమైనా వుంటుందా? ఒక్కసారి అంతర్మధనం చేసుకోండి. అనుక్షణం విందుపైనే ధ్యాస తప్ప, ప్రజలకు ఉపయోగమైన నిర్ణయాలు తీసుకునేందుకు ఉపకరించే సమాలోచనల పట్ల మనకు ధ్యాస అనేది వుంటోందా? భగవంతుని దయ వలన ఈ జన్మలో అనేక సౌకర్యాలతో విలాసవంతమైన జీవితం గడుపుతున్న మనం ఇంతటి మంచి జీవితాన్ని ప్రసాదించిన భగవంతునికి కనిసం ప్రార్ధన రూపంలో కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామా? ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేయాల్సిన మనం కనీస కృతజ్ఞత భావంతో పాటు సంస్కారం పాటించనప్పుడు పేదరికంలో మగ్గుతున్న ఆ నిరక్ష్యరాస్యులు ఆ విధంగా సంకుచితంగా, అమర్యాదగా ప్రవర్తించడంతో తప్పేమిటి"


మగధసేనుడి మాటలతో మంత్రివర్గ సభ్యులకు జ్ఞానోదయమయ్యింది. ఆనాటి నుండి తమ ప్రవర్తనతో పాటు జవాబుదారీతనం, సభ్యతా సంస్కారాలను అలవరచుకున్నారు.

– సి హెచ్ ప్రతాప్
హైదరాబాద్ 98808 51895

# "వ్యవసాయ సంబంధిత పర్వం ఏరువాక"

### జ్యేష్ఠ పూర్ణిమ సందర్భంగా

భిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు, ధర్మాలు, ప్రజలకు కేంద్రస్థానమై, అఖండ మరియు అవిభాజ్యమైన సంస్కృతికి మూలాధారమైన భారతావని, ప్రాచీన కాలం నుండి, వ్యవసాయ ప్రధాన దేశం కావడం గ్రామీణులలో, అధిక సంఖ్యాకులు రైతులే కావడం, ఎడ్లు మరియు నాగళ్ళతో విడదీయరాని బంధం, అనుబంధం ఏర్పరుచు కోవడాలు మనదేశానికి ప్రత్యేకం. కొన్ని పంచాంగాలలో, జ్యేష్ఠ పూర్ణిమకు వృషభ పూజా, హల ప్రవాహ: మొదలైన పేర్లు పేర్కొన బడుతున్నాయి. ఎద్దులను పూజించడం, నాగలి సాగించడం, ఆనాటి విధి కృత్యాలని చెప్పబడు తున్నాయి.



సురవరం ప్రతాపరెడ్డి పేర్కొన్న ప్రకారం "ఆంధ్ర దీపికా నిఘంటువు"ను బట్టి "ఏరు" అనగా "సర్వ అవయవములు గల నాగలికి, ఎడ్లను పూనినది" అని అర్థం. "ఏరు వాక" అంటే "ఎద్దులను కట్టి దున్నుటకు సిద్ధపరచిన నాగలి" అని అని శబ్ద రత్నాకర నిఘంటువు స్పష్టం చేస్తున్నది. "ఏరువాక" అంటే దున్నుటకు ఆరంభం అని అర్థం. అనగా దుక్కి యొక్క ప్రారంభం. ఏరువాక వర్షరుతువు ఆరంభ దశలో రైతులు ఆచరించే పండుగగా భావించ బడుతున్నది.

కర్షకులకు ఎద్దులే జీవిత సర్వస్వం, వాని పూజ కృతజ్ఞతా సూచకము, ప్రశంసనీయము. కనుక వ్యవసాయ దారులకు జేష్ఠ పౌర్ణమి ప్రధానమైన పండుగగా కనిపిస్తుంది. వర్షాలు కురిసి, భూమి పదును అయినచో, పునర్వసు కార్తెలో పునాస విత్తనాలు వేయడం పరిపాటి.

పునర్వసు నుండి "పునాస" పదం ఏర్పడినట్లు చెబుతారు. పునర్వసు కార్తెలో పునాస విత్తనాలు వేయడం సనాతన సంప్రదాయం. జ్యేష్ఠ పూర్ణిమను "ఏరువాక పూర్ణిమ" అంటారు. ఈనాడు ఎద్దులకు మై కడిగి, కొమ్ములకు రంగులు వేసి, గజ్జులు, గంటలు, అద్దాలు, కుచ్చులు మెడకు కట్టి, అలంకరించే ఆచారం అనాదిగా ఆచరణలో ఉంది. పొద్దున్నే పొంగలి (పులగం) చేసి ఎద్దులకు పెట్టి, వాటిని వేసే గాడికి, దూప దీప నివేదన మొనర్చి, తమ జీవిత సర్వస్వాలు అయిన ఎద్దులకు, కృతజ్ఞత తెలుపుకునే వేడుకే "వృషభోత్సవం". దీని గురించి "అనడుత్సవం" పేరుతో అధర్వణ వేదములో వివరించ బడింది. కన్నడిగులు "కారుణి పబ్బం" అంటారు. ఏరువాక పౌర్ణమిని "వృషభ యజ్ఞం" అంటారు. ఏరువాక పండుగ భారతావనిలో అతి ప్రాచీనమైంది. విజయనగర సామ్రాజ్య చక్రవర్తి కృష్ణదేవరాయ సార్వభౌముడు రైతన్నల కృషిని అభినందించి తగిన రీతిలో రైతు సోదరులను ప్రోత్సహించినట్లు పురాణాలు చెబుతున్నాయి. అలాగే శుద్ధోదన మహారాజు ఆనాడు కపిలవస్తులో లాంఛనంగా ఈ ఏరువాకను ప్రారంభిస్తూ.. ఒక బంగారు రంగు నాగలిని కర్షకులకు అందించినట్లు గాథలున్నాయి. జైమినీయ "న్యాయ మాలా" గ్రంథమందు "హలాధికరణం"లో, ఈ పండుగ గురించి పేర్కొన బడింది. ఔత్తరాహికులు వృషభ యజ్ఞం, జేష్ఠ పౌర్ణమి నాడు చేయడం ఆచారమై ఉంది. దీని విధి నిషేధికము శ్రౌత సూత్రమున ఉంది. ఇది తొలుత హల కర్మము. అంకురారోపణం అనే విప్రుల కర్మ సంబంధంగా పరాశర, బోధనాది గృహ్య సూత్రములలో పేర్కొన బడింది. వ్యవసాయం బ్రాహ్మణులు చేయుట మానిన తర్వాత, అమంత్రకంగా ఆచరించడం ప్రారంభమైనదిగా భావించ బడుతున్నది. ఇందుకు సంబంధించి, ఏరువాక, నాగలి గురించి జానపద గేయాలు, పాటలు, సినీ సాహిత్యంలో ప్రత్యేక ప్రస్తావన అంశాలుగా ఉన్నాయి. పారస్కరుడు తన గృహ సూత్రాలలో... హల కర్మకు "జేష్ఠ, అని స్వాతి" నక్షత్రాలు మంచివని పేర్కొన్నాడు. ఈనాడు ఓషధీపతి అయిన చంద్రుడు, హల కర్మకు మంచి నక్షత్రమైన జేష్ఠకు, దగ్గరగా ఉంటాడు. వ్యవసాయ దారులు ఈ రోజున ఎవరికీ అప్పులు ఇవ్వరు. డబ్బులు పెట్టి ఏమి కొనరు. కావలసిన వస్తు సామగ్రి మందు రోజునే తెచ్చి పెట్టుకుంటారు. ఏరువాక సాగిన నాడు నిప్పు కూడా పెట్టరు. ఇంట్లోని వస్తువులు బయటికి తీసుకెళ్లరు.

"ఎద్దు లేని సేద్యం సద్ది లేని పయనం, ఎడ్లు, వడ్లు ఉన్నవాడిదే వ్యవసాయం... ఎక్కువ వెల పెట్టి గుడ్డను తక్కువ వెల పెట్టి గొడ్డును కొనకూడదు... కర్ర మన్ను అయితే కాపు బతుకుతాడు. దుక్కి గల భూమి దిక్కు గల మనుష్యుడు చెడడు". ఇలాంటి సామెతలు వల్ల ఎద్దుల, దుక్కి ప్రాముఖ్యం స్పష్టం అవుతున్నది.

"బండలు పగిలే భరణి కార్తె ఎండలు వెనకబడి, మృగశిర కార్తెతో ముంగిళ్ళు చల్లబడతాయి". ఆ పైన ఆరుద్ర వాన... అదనపు వాన. ఇది వ్యవసాయానికి అనువైన కాలం. "రోహిణిలో విత్తనాలు చల్లితే, రోళ్ళు నిండని అల్పపు పంట" అని రైతులకు అనుభవ పునరుక్త అంశం.



–ఆర్కె సంగనభట్ల
9440595494

# గద్దర్ తత్వం: ఎవారికి అందని తన్మయం
# అర్ధం కాని ఆధ్యాత్మిక సత్య ప్రవచనం

ఆహా!!నన్ను ఎంత తిట్టుకుంటే అంత మంచిది. ! !

నిజంగా చెపుతున్న!!

ఏ కాంగ్రెస్ ఉద్యమించే ప్రజలను చంపిందో ఆ పార్టీ వేదిక మీద పాట పాడుతున్న. !!

ఎందుకో తెలుసా? నా పాట వల్ల ప్రభావితమై ప్రాణాలిచ్చిన వాల్లు నిర్బంధం పాలైన వాల్లు ... నా మీద , భ్రమలు వదలాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ వేదిక మీద పాట పాడుతున్న. !!!

ఇక నుంచి నా పాట వల్లే ఉద్యమంలో చేరిన . కష్టం పడ్డ. నాశనమైన అని నన్ను తిట్టుకేవద్దు. !!!

ఇపుడు ఓట్ల తో అధికారంలోకి రావచ్చు అంటున్న. !!!

ఇంత ఆలస్యంగా నైనా చెపుతున్న. !!!

కాన్సిరాం అడిగినపుడు బుద్ధి రాలేదు. 1993 లో బి ఎస్ రాములు 16 గంటలు చర్చ చేసి నా సిద్దాంతాలను తప్పని ఓడించినపుడు నాకు బుద్ధి రాలేదు. నా కీర్తి మీద నాకు మస్తు ఇది వుండిన!!!

అదంత కొట్టుక పోతే ఎట్ల అనుకున్న!!!

నీ కీర్తి బరువు నిన్ను ఆడిస్తున్నది. నీ కీర్తి జీరో అయితే ఏమీ కాదు. ప్రజలు బాగు పడుతరు. నీ మీద భ్రమలు వదిలితే ప్రజలకు మేలు జరుగుతుంది. ఉద్యమ ప్రజలు ప్రాణాలతో బతుకుతారు. కొత్త చరిత్ర కొత్త కీర్తి శిఖరం నిర్మించ బడుతుంది అని మా సామాజిక తత్వ వేత్త బి ఎస్ రాములు ఎంత చెప్పినా బుద్ధి రాలేదు. ఇపుడు బుద్ధి వచ్చింది. !!!

నేను ఆనాడు చెప్పింది విన్నోల్లు ఈనాడు చెప్పింది కూడ వినాలి. !!! ఇపుడు చెప్పింది వినక ఆ పాత భావాల్లోనే ఉండి

నన్నే దిగి జారి పోయిండు అన్నవనుకో!!!




అపుడు

నా పాట వల్లనే ఉద్యమంలోకి వచ్చిన%ా%

నాశనమైన అని నన్ను అనవద్దు. !!!

అందరి జీవితాలను నాశనం చేసిండు అని నన్ను తిట్టవద్దు. !!!

మీరు మీరు మీ పాత అభిప్రాయాలతోనే ఉన్నారంటే అర్థం ఏమిటి? నేను మీకు లీడర్‌ను కాదు. నాకు మీరు ఫాలోవర్లు కాదు. మీ అవసరం కోసం మీ ఆసక్తి కోసమే మీరు ఉద్యమాల్లో చేరారు!!!

కనుకనే మీరు మారుత లేరు!!!

అందువల్ల విప్లవంలోకి నా వల్ల మీరు రాలేదు!!!

మీకు ఇష్టమయి ఉద్యమంలోకి వచ్చినారు!!! అంతే తప్ప నా వల్ల కాదు!!!

నా మాట మీద ఉద్యమంలోకి మీరు వచ్చినారంటే %ా% ఇపుడు చెపుతున్న!!!

ఓట్ల రాజకీయాల్లోకి రండి. ఈ మాట మీకు నచ్చలేదనుకో !!!

అంటే ఏమిటి? మీ సొంత భావాలతో ఉద్యమంలోకి వచ్చారు తప్ప నా వల్ల కాదు%ా% నా కోసం కాదు%ా%. అని అర్థం%ా!!!!

%ఇక

మీకు

ఇక నాకు సంబంధం లేదు. మీరు కూడా

బి ఎస్ . రాములు కాన్సీరాం చెప్పినట్టు నా తీర్గ

ఓట్ల రాజకీయాలే నమ్ముకొండి. పోటీ చేయండి. గెలవండి. ఓడించండి . అప్పట్లో

అట్ల చెప్పినవు గద!!!

అంటే అనుభవం మీద బుద్ది తెలిసింది. !!

మీకు కూడ బుద్ది రావాలని కోరుతున్న!!!

భారత రాజ్యాంగం చదవండి. !!!!

మీకు వెనుకట చెప్పిందే మంచిదనిపిస్తే ఇపుడు నన్ను తిట్టుడెందుకు. ? ముప్పయి ఏండ్ల ఆలస్యంగా చెపుతున్నందుకు నేనేమీ సిగ్గు పడుత లేను. ఇప్పటికీ మీరు మారక పోతే పోతే మీ ఖర్మ !

నన్ను అనేది లేదు. సత్యం చెప్పిన. అయినా పాత భ్రమల్లో ఉండి మీరు నన్ను దిగి జారి పోయిండు అనుకుంటే అది మీ ఖర్మ! అది మీ అభిప్రాయం. మీరు నా వెంట వస్తేనే నిన్నటి దాక నా మాట నా పాటతోనే మీరు ఉద్యమంలోకి వచ్చినట్టు! ఇపుడు నా వెంట పాల్గొంటే నా మాట నాపాట వల్ల నువు మాలినట్టు. !!!

అట్ల నా వెంట రాలేదనుకో!!!

దాని అర్థం

నీ అంతట నువ్వే ఉద్యమంలోకి వచ్చినట్టు!!!

కనక నిన్న ఇట్ల చెప్పినవు

ఇపుడు ఇట్ల చెపుతున్నావు అని నన్ను తిట్టే పని లేదు. ఎందుకంటే

నీ కోసమే నువు అందులో చేరినవు. అని తెలుసుకో! ఇపుడు నా వెంట రాని వాల్లంతా నా పాట విని మారినోల్లు కాదన్న మాట!!!

వాల్ల కోసమే వాల్లు ఉద్యమం చేసారు.

నేను ఓట్ల రాజకీయం చెపుతున్న.

నా కొడుకు కోసమే కాంగ్రెస్ ల చేరిన అని మీరు అనుకున్నరనుకుంటే అందులో తప్పేముంది?

నిజంగానే కొడుకు కోసమే అయితే సూర్యం పెళ్లయినపుడే జి వెంకట స్వామితో చేరుతుంటి!!!


ఎపుడో గవర్నరును అవుతుంటి!!!

అందువల్ల నా మీద ఏడ్సుడు నన్ను తిట్టుకుంటూ మీ టైం వేస్టు చేయకుర్రి. ఏ పని చేయ నేడే ఎక్కువ తిడుతడు!!!

పనిచేసుకునేటోడు తిట్టుకుంటూ టైం వేస్టు చేసుకోడు!!!

ఇపుడు సినిమా ఫేలయితే నిన్న బాగా ఆడిన సినిమా ఫేలయినట్టు కాదు!!!

రెండవసారి ఓడిపోతే మొదటి గెలుపు రద్దు కాదు!!!



–బి ఎస్ రాములు
సామాజిక తత్వవేత్త,
మొట్టమొదటి తెలంగాణ బి సి కమీషన్ ఛైర్మన్,
8331966987

# జగన్నదాథపురంలో రైతు దినోత్సవం

## పంచెకట్టులో ఆకట్టుకున్న కలెక్టర్ అనుదీప్

**భద్రాద్రి కొత్తగూడెం,జూన్3(ప్రజా మంటలు):** జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆహార్యం మారింది. ప్యాంటు, షర్ట్ తో ఇన్ షర్ట్ వేసుకొని కనిపించే కలెక్టర్ విభిన్నంగా దర్శనమిచ్చి అందర్నీ ఆకట్టుకున్నారు. అచ్చు రైతులా ఆయన పంచెకట్టులో కనిపించారు. తెల్లటి చొక్కా, జరీ అంచు పంచెలో కలెక్టర్ మెరిసిపోయారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జూన్ 3వ తేదీ శనివారం తెలంగాణ రైతు దినోత్సవం జరిగింది. జిల్లాలోని 67 వ్యవసాయ క్లస్టర్ల రైతు వేదికలు సంబురాలుకు సిద్ధం చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్.. సంప్రదాయ దుస్తుల్లో పాల్వంచ మండలంలోని జగన్నాథపురం రైతు దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. విధి నిర్వహణలో ఎపుడు ఫాంట్, షర్ట్ ధరించే కలెక్టర్ సంప్రదాయ దుస్తులతో, మెడలో పచ్చని కండువా ధరించి, హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రైతు దినోత్సవ వేడుకలకు భారీ సంఖ్యలో హాజరైన రైతులు.. ఎప్పుడూ ప్యాంటు, చొక్కా ధరించే జిల్లా కలెక్టర్ పంచెకట్టుతో రావడంతో ఆనందం వ్యక్తం చేశారు.

# రైతు వేదిక ప్రారంభోత్సవ కార్యక్రమంలో రచ్చ

## కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు కాంగ్రెస్ నేతల యత్నం

**మెదక్,జూన్3(ప్రజా మంటలు):** నర్సాపూర్ రైతు వేదిక ప్రారంభోత్సవ కార్యక్రమంలో రచ్చ జరిగింది. ధాన్యం కొనుగోలు కోసం రైతులు ఇబ్బందులు పడుతుంటే తెలంగాణ దశాబ్ది వారోత్సవాలు ఎందుకని బీఆర్ఎస్ నాయకులను స్థానిక కాంగ్రెస్ నేతలు నిలదీసారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ రైతు వేదిక కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు చేరుకున్నారు. రోడ్డుపై బైఠాయించి సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఃఖా నాయకులు.. కేసీఆర్ జిందాబాద్ అంటూ..కాంగ్రెస్ నాయకులు కేసీఆర్ డౌన్ డౌన్ అంటూ బాహాబహి నినాదాలు చేసుకున్నారు. దీంతో పోలీసులు కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# బోరుబావిలో పడ్డ బాలిక

## గుజరాత్ జామ్‌నగర్ జిల్లాలో ఘటన

**గాంధీనగర్,జూన్3(ప్రజా మంటలు):** గుజరాత్‌లోని జామ్‌నగర్ జిల్లాలో వ్యవసాయ పొలంలో రెండేళ్ల బాలిక బోరుబావిలో పడి 20 అడుగుల లోతులో ఇరుక్కుపోయింది. చిన్నారి ఆ ప్రాంతంలో ఆడుకుంటుండగా గుంతలో పడినట్టు స్థానికులు తెలిపారు. ప్రస్తుతం స్థానిక అధికారులు చిన్నారిని రక్షించే పనిలో నిమగ్నమయ్యారు. జామ్‌నగర్ నగరానికి 40 కిలోమీటర్ల దూరంలోని తమచన్ గ్రామంలోని పొలంలో కూలీలుగా పనిచేస్తున్న గిరిజన కుటుంబానికి చెందిన చిన్నారి ఆడుకుంటూ దాదాపు 200 అడుగుల లోతున్న బోరుబావిలో పడిపోయిందని జామ్‌నగర్ తాలూకా అభివృద్ధి అధికారి ఎన్ఏ సర్వయ్య తెలిపారు. ఈ ఘటన ఉదయం 9 గంటల ప్రాంతంలో జరిగిందని ఆయన తెలిపారు. 'మేము జామ్‌నగర్ నుంచి అగ్నిమాపక శాఖ సిబ్బందిని కలుపుకొని ఉదయం 11 గంటలకు రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించాము. బాలిక దాదాపు 20 అడుగుల లోతులో ఇరుక్కుపోయింది. ఆమెను రక్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సర్వయ్య చెప్పారు.

# ఈదురుగాలుల బీభత్సం

## చేపలవేటకు వెళ్లిన మత్స్యకారుడి మృతి

**నల్గొండ,మే3(ప్రజా మంటలు):** చేపల వేటకు వెళ్లిన ఓ మత్స్య కార్మికుడు ఈదురుగాలులకు తెప్పపై నుంచి నీళ్లలో పడి చనిపోయాడు. మాడుగుల పల్లి మండలం పెద్దదేవులపల్లికి చెందిన అంబటి నాగరాజు (35) నల్గొండ పరిధిలోని పానగల్లులో ఉంటున్నాడు. పక్కనే ఉన్న ఉదయసముద్రంలో రోజు మాదిరిగానే గురువారం సాయంత్రం చేపల వేటకు వెళ్లాడు. చెరువు మధ్యలోకి వెళ్లిన తర్వాత ఈదురుగాలులు మొదలవడంతో తెప్ప పైనుంచి నీటిలో పడిపోయాడు. ఒడ్డుకు చేరేందుకు ఈదుకుంటూ వస్తుండగా ఎదురుగాలులు, అలలకు తట్టుకోలేక నీటిలో మునిగిపోయాడు. గురువారం రాత్రి వరకు గాలించినా దొరకలేదు. శుక్రవారం పానగల్ ఉదయ సముద్రం చెరువులో డెడ్?బాడీ లభ్యమైంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నల్లగొండ టూ టౌన్ ఎస్సై రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

# అకస్మాత్తుగా చెలరేగిన మంటలు

## స్కార్పియో వాహనం దగ్ధం

**నిజామాబాద్,జూన్3(ప్రజా మంటలు):** అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ఓ స్కార్పియో వాహనం దగ్ధమైంది. ఈ ఘటన నిజామాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది.



ఎడపల్లి మండలం జాన్కంపేట్ నుండి నిజామాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కారులో నుంచి పొగలు రావడం గమనించిన ప్రయాణికులు వెంటనే కిందగి దిగడంతో ప్రాణాపాయం తప్పింది. అనంతరం కొద్దిసేపటికే మంటలు చెలరేగి కారు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.ఇదిలావుంటే, దేశంలో ఎండలు భగభగా మండిపోతున్నాయి. ఈ సమయంలో కార్లలో ప్రయాణించే వారు చాలా అప్రమత్తంగా ఉండాలి. ఎక్కువ దూరం ప్రయాణించాల్సిన సమయంలో వాహనాన్ని కాసేపు ఆపి మరలా ప్రయాణించండి. అలాగే ఎక్కువ సేపు ఎండలో పార్క్ చేసి ఉంచకండి. వీలైనంత వరకూ ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రయాణించేలా ఏర్పాట్లు చేసుకోవడం మంచిది.

# రైలు లూప్‌లైన్‌లోకి ఎలా వెళ్లిందన్నదే మిస్టరీ

## మానవ తప్పిదమే కారణమన్న రాఘవయ్య

**న్యూఢిల్లీ,జూన్3(ప్రజా మంటలు):** ఒడిశా రైల్వే ప్రమాదం చాలా మిస్టరీగానే ఉందని నేషనల్ ఫెడరేషన్ ఇండియన్ రైల్వేస్ ప్రధాన కార్యదర్శి రాఘవయ్య అభిప్రాయపడ్డారు. ఇలాంటి ప్రమాదం తొలిసారిగా చూస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆటోమేటిక్ ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌లో ట్రైన్ మెయిన్‌లైన్‌లో వెళ్లాలని తెలిపారు. ఒకవేళ సిగ్నల్ జంప్ చేసి లోకోపైలెట్ ముందుకు వెళ్తే అది మానవ తప్పిదంగానే పరిగణించాలన్నారు. కానీ అక్కడ సిగ్నల్ ప్రకారమే లోకో పైలట్ నడిపినట్టు తెలుస్తుందని వివరించారు. కానీ ప్రయాణికుల రైలు మాత్రం లూప్ లైన్‌లోకి మిస్టీరియస్‌గా ప్రవేశించడం వల్లే ప్రమాదం జరిగినట్టు కనిపిస్తోందని



అభిప్రాయపడ్డారు. మరోవైపు ఎక్స్‌ప్రెస్ రైలు లూప్ లైన్‌లోకి ఎలా వెళ్లింది అన్నదే ప్రశ్నార్థకంగా ఉందన్నారు. ఇది చాలా మిస్టీరియస్‌గా ఉందని.. దీనిపైన లోతుగా విచారణ జరపాల్సిన అవసరం ఉందని రాఘవయ్య చెప్పుకొచ్చారు. బాలాసోర్ జిల్లా బహనాడ రైల్వే స్టేషన్ దగ్గర ఈ ఘటన చోటుచేసుకుంది. ఇదిలా ఉంటే ఒడిశా రైలు ప్రమాదంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. 30 సెకండ్ల వ్యవధిలోనే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.

# ఆధునాతన ఇవోడబ్ల్యూ కార్యాలయం ప్రారంభం

## ప్రారంభించిన సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర

## ట్రాఫిక్ జంక్షన్ల వద్ద ఆడియో వాయిస్ ఓవర్లతో అవగాహన

**హైదరాబాద్,జూన్3(ప్రజా మంటలు):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో అధునాతన సౌకర్యాలతో రెనవేటెడ్ ఇవోడబ్ల్యూ కార్యాలయాన్ని సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... తీవ్రమైన ఆర్థిక నేరాలు, గొలుసుకట్టు నేరాలు, గుర్తింపులేని చిట్ ఫండ్స్ మోసాలు, వ్యవస్థీకృత ఆర్థిక నేరాలు పరిశోధించచడానికి గాను 2018 జూలై లో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో ఈ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.కేంద్రాన్నిమరింత బలోపేతంగా మారుస్తూ ఆధునీకరించడం జరిగిందన్నారు. ఈ కేంద్రం డిసిపి స్థాయి అధికారి పర్యవేక్షణలో ఉంటుందన్నారు. వ్యవస్థీకృత ఆర్థిక నేరాల పరిశోధన త్వరితగతిన పూర్తిచేసి నేరస్థులకు శిక్ష పడేటట్టు చేసి బాధితులకు న్యాయం జరిగేల చూడాలని సీపీ గారు తెలిపారు. వ్యవస్థీకృత ఆర్థిక నేరాలు పై ప్రజలకు అవగాహన పెంచడానికి సీపీ పత్రాలను విడుదల చేశారు. అలాగే ట్రాఫిక్ జంక్షన్ల, బస్ స్టాప్ లు తదితర రద్దీ ప్రదేశాల వద్ద పోస్టర్లు, కర పత్రాలు, ఆడియో వాయిస్ ఓవర్లతో



ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ నారాయణ నాయక్, శంషాబాద్ డిసిపి నారాయణ రెడ్డి షీ టీమ్స్ డిసిపి నితికా పంత్, బాలానగర్ డిసిపి టి. శ్రీనివాసరావు, సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ డిసిపి రితిరాజ్, అడ్మిన్ డిసిపి యోగేష్ గౌతమ్,రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ రష్మీ పెరుమాల్,ఇవోడబ్ల్యూ డిసిపి కవిత,



రాజేంద్రనగర్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి, మేడ్చల్ డిసిపి సందీప్, మాదాపూర్ ఏడిసిపి నంద్యాల నరసింహారెడ్డి, సిసిఎస్ ఏడిసిపి నరసింహారెడ్డి, ఏడిసిపి రవి కుమార్, ఏడిసిపి సిఎస్ డబ్ల్యూ వెంకట్ రెడ్డి, ఇన్ చార్జ్ ఏసీపీ పురుషోత్తమ్, ఈఓడబ్ల్యు ఇన్స్ స్పెక్టర్ రవీంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో విప్లవం - ఆదర్శంగా తెలంగాణ వ్యవసాయం

## రైతు దినోత్సవంలో మంత్రి సత్యవతి రాథోడ్

**ములుగు,జూన్3(ప్రజా మంటలు):** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో సీఎం కేసీఆర్ అన్నదాతలకు ఆపద్భాంధవు దయ్యారని రాష్ట్ర గిరిజన, స్త్రీ ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. తెలంగాణ రైతు పథకాలు వారికి వరంగా మారాయని అన్నారు. ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా వ్యవసాయ రంగంలో మార్పులు తెచ్చాయని అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ములుగు జిల్లా చల్వాయి గ్రామంలో రైతు దినోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శతాబ్ది కాలంలో జరగని అభివృద్ధి దశాబ్ది కాలంలో జరిగిందని పేర్కొన్నారు. రైతును రాజు చేయడమే కెసిఆర్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

ఃూష్ట్రవ్యాప్తంగా 2,601 వ్యవసాయ విస్తరణ అధికారుల క్లస్టర్లలో రైతు వేదికల నిర్మాణాలకు ప్రభుత్వం రూ.572.22 కోట్లు ఖర్చు చేసిందన్నారు. వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో రైతుబంధు, రైతుబీమా పథకాలకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారు.75 ఏళ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో రూ.50వేల కోట్లు రైతులకు పంట పెట్టుబడిగా అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కొనియాడారు. వ్యవసాయం దండగ కాదు, పండగ అని నిరూపించారని వెల్లడించారు. సమైక్య పాలనలో వివక్షాపూరిత విధానాల కారణంగా తెలంగాణ ప్రాంతంలో వ్యవసాయ రంగం కుదేలైపోయిందని వివరించారు.గత ప్రభుత్వాల పాలనలోసాగునీరు లేదు. బోర్లపై ఆధారపడదామంటే కరెంటు లేదు. పెట్టుబడి లేదు. అప్పులతో, కుటుంబాన్ని



పోషించలేక అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడిన దుస్థితి ఉండేదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టిని సారించి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. రైతు రుణమాఫీ, 24 గంటల ఉచిత విద్యుత్తు, మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ, సకాలంలో ఎరువులు, విత్తనాల పంపిణీ, కల్తీ విత్తనాల నియంత్రణ కోసం కఠిన చర్యలు తీసుకుందని వివరించారు.

ములుగు జిల్లాను పర్యటన ప్రాంతంగా అభివృద్ధి చేశామని అన్నారు. సీఎం కేసీఆర్ కృషితోనే రామప్పకు యునెస్కో గుర్తింపు వచ్చిందని పేర్కొన్నారు.

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ వ్యవసాయం

## మన రైతాంగ విధానాలు దేశమంతా అమలుకావాలి

## రైతు దినోత్సవంలో మంత్రి కొప్పుల వ్యాఖ్యలు

**జగిత్యాల,జూన్3(ప్రజా మంటలు):** దేశానికే దిశానిర్దేశం చేసే స్థాయికి తెలంగాణ వ్యవసాయ రంగం చేరుకుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మన వ్యయసాయం ఆదర్శంగా నిలవబట్టే అధిక పంటలు పండుతున్నాయని అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం నర్సయ్య పల్లెలో నిర్వహించిన రైతు దినోత్సవంలో మాట్లాడారు. తెలంగాణలో అమలవుతున్న విధంగా రైతు సంక్షేమ విధానాలు తమ రాష్ట్రాల్లోనూ అమలు చేయాలని అక్కడి రైతులు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. ల్గ÷తును రాజు చేయడమేప్రభుత్వ లక్ష్యమని అన్నారు. 24 గంటలు విద్యుత్ సరఫరా, పంట పెట్టుబడి కోసం ఎకరానికి 10 వేల ఆర్థిక సాయం ఇస్తున్నది ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని వెల్లడించారు. దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణ గా తెలంగాణ అభివృద్ధి సాధించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు



వ్యవసాయం, వ్యవసాయ అనుబంధాల రంగాలకు అప్పటి ప్రభుత్వాలు అరకొర నిధులు మాత్రమే ఖర్చు చేసేవారని ఆరోపించారు. నేడు తెలంగాణ ప్రభుత్వం 20 రెట్లు నిధులు అధికంగా వ్యవసాయంపై ఖర్చు చేస్తుందన్నారు. పట్టా భూమి కలిగి ఉన్న ప్రతి రైతుకూ రైతు బంధు అమలు అవుతుందని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణలో వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి కనిపించడం లేదని మంత్రి విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన పథకాలతో తెలంగాణలో వ్యవసాయ రూపు రేఖలు పూర్తిగా మారాయని, ఒక్క ధర్మపురి నియోజకవర్గంలోనే మూడు రేట్లు వరి విస్తీర్ణం పెరిగిందని వెల్లడించారు. రైతు దినోత్సవం సందర్భంగా ఉత్తమ రైతులకు మంత్రి శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్, మున్సిపల్ చైర్మన్ సంగి సత్తమ్మ, ఎంపీపీ చిట్టిబాబు, జడ్పీటీసీ బత్తిని అరుణ, వ్యవసాయ శాఖాధికారులు పాల్గొన్నారు.

# ఇందుర్తిలో ఘనంగా రైతు దినోత్సవం వేడుకలు

## డప్పు చప్పుళ్లతో, ట్రాక్టర్లతో గ్రామంలో భారీ ర్యాలీ

## తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

## కేసీఆర్ రైతు పక్షపాతి...

## జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్

**చిగురుమామిడి జూన్ 03 ( ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం రైతు ప్రభుత్వం, కేసీఆర్ రైతు పక్షపాతని చిగురుమామిడి జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ ఉద్ఘాటించారు. రైతు దినోత్సవం సందర్భంగా ఇందూర్తి క్లస్టర్ రైతు వేదికలో జరిగిన రైతు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు తర్వాత రైతాంగ పరిస్థితులు చుస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ కెసిఆర్ దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. రైతు సంక్షేమమే ద్యేయంగా రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీలతో పాటు 24 గంటల ఉచిత కరెంట్ అందిస్తున్న ఘనత కేసిఆర్ గారిదన్నారు. దేశములో వ్యవసాయ దిగుబడిలో 15వ, స్థానాల్లో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత కేసీఆర్ ది. ఒకప్పుడు మండలంలో సాగు విస్తీర్ణాన్ని






10 రెట్లు పెరిగి, 50 వేల క్వింటాల్లు పండించే పంట దిగుబడి నేడు 2.5 లక్షల క్వింటాల్లకు చేరడమే నిదర్శనం అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రములో పురుగుల మందు తాగి ఆత్మహత్యలు చేసుకున్న రైతులు ఇళ్లల్లో ఆనందం వెల్లి విరుస్తుందన్నారు. హుస్నాబాద్ మెట్ట ప్రాంతానికి గౌరవెల్లి రిజర్వాయర్ కోసం అహర్నిశలు కృషిచేసి నీళ్లు నింపడానికి సిద్ధం చేసిన ఘనత శాసన సభ్యులు వొడితెల సతీశ్ కుమార్ ది అన్నారు. ఈ రైతు వేడుకల్లో గాగిరెడ్డిపల్లె సర్పంచ్ సన్నీళ్ళ వెంకన్న, ఇందుర్తి -1 ఎంపీటీసీ అందె స్వప్న, ఫ్యాక్స్ వైస్ ఛైర్మెన్ కరివేద మహేందర్ రెడ్డి, రైతు సమితి కోఆర్డినేటర్ చింతపూల ఆంజనేయులు, ఉపసర్పంచులు తోట సతీశ్, కూన పోచయ్య, కంది రాజశేఖర్ రెడ్డి, చెల్పూరి విష్ణుమాచారి, సుదగోని శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, %ంౖ%. సిరాజ్, ఆకుల మొగిలి, అందె పర్శరాములు, అందె పోచయ్య, మమత, అప్పాల యశోద, భీమారం లక్ష్మణ్, కుట్ల చంద్రయ్య, కల్వల సంపత్ రెడ్డి, ఉల్లి శ్రీను, వెటర్నరీ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ సతీశ్, ఉద్యానవన ఏఈ మంజువాణి, పంచాయితీ కార్యదర్శి వెంకట రమణ రెడ్డి తో పాటు రైతులు పాల్గొన్నారు.

# అర్హులైన చిన్నారులను అంగన్వాడీల్లో చేర్పించాలి

**జగిత్యాల జూన్ 03 (ప్రజామంటలు):** అర్హులైన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ జగిత్యాల అర్బన్ సూపర్వైజర్ రాణి అన్నారు. పట్టణంలోని విజయపురి కాలనీ -2, గోత్రాల కాలనీ అంగన్వాడి కేంద్రాల పరిధిలో అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపెర్వైజర్ రాణి మాట్లాడుతూ చిన్నారుల ఎదుగుదల కు ప్రారంభ సంవత్సరాలు అత్యంత ప్రధానమైనవని అన్నారు. చిన్నారుల బాల్య విద్య ప్రాధాన్యతను సమాజం గుర్తించే విధంగా అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

అంగన్వాడీ కేంద్రాల్లో చేరిన చిన్నారులకు ఎల్కేజీ కి నాలుగు పుస్తకాలు, యూకేజి కి 5 వర్క్ బుక్స్ ఉచితంగా అందించడంతో పాటు ప్రాథమిక విద్యలో వెనుకబడకుండా ఉండేందుకు నైపుణ్య అభివృద్ధి అంచనా వేసేందుకు ప్రతి చిన్నారికి అసెస్మెంట్ కార్డులు అందిస్తారని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రంలో రెండున్నర సంవత్సరాల పిల్లల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య తో పాటు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు.

అర్హులైన ప్రతి చిన్నారిని తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అరుణ, కళావతి, గాయత్రి, యతీశ్వరి, దయావతి, పవిత్ర, సౌజన్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో కుల వృత్తులు అభివృద్ధికి కృషి

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**రాయికల్ జూన్ 03 (ప్రజామంటలు):** రాయికల్ మండలం చర్ల కొండాపూర్ గ్రామంలో రూ. 2.75 లక్షలతో నిర్మించిన గంగ పుత్ర సంఘం భవనాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ....గంగ పుత్రుల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, మిషన్ కాకతీయ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గం లో 172 చెరువులను 47 కోట్లతో చెరువుల్లో పూడిక తీసి, కట్ట బాగు చేసుకున్నామని అన్నారు. గతంలో చెరువులను పట్టించుకున్న ప్రభుత్వాలు లేవని ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి వల్లనే నేడు చెరువుల జల కల సాధ్యం అయిందని అన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా గంగ పుత్రులకు ఉపాధి లభించిందని, తెలంగాణలో మంచి నీటి చేపల ఉత్పత్తి ఉందని దేశంలో వాటికి అధిక డిమాండ్ ఉందని అన్నారు. గంగ పుత్రులు మోపెడ్లు, వ్యాన్ లు, లైఫ్ జాకెట్ లు పంపిణీ ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్



కు చెందుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా, వరద కాలువ జీవనది లా మార్చి, గ్రామాల్లో చెక్ డ్యాం ల నిర్మాణం ద్వారా నేడు రాష్ట్రంలో, జగిత్యాల నియోజకవర్గంలో భూగర్భ జాలాలు పెరిగాయి. గంగపుత్రులకు, రైతులకు వరంలా మారిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నీలి విప్లవం. పెరిగిన మత్స్య సంపద గంగ పుత్రులు కళ్ళలో ఆనందం. గత పాలకుల నిర్లక్ష్యం మూలంగానే చెరువులు కబ్జా కు గురయ్యాయి. కులవృత్తుల వారికి 1 లక్ష పూర్తి సబ్సిడీ పథకం కూడా అమలు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జడ్పిటిసి అశ్విని జాదవ్, మండల పార్టీ అధ్యక్షులు కోల శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ మోహన్ రావు, సర్పంచ్ రాజ్యలక్ష్మి లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ సాయి రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు దేవుని రవి, గంగపుత్ర సంఘం అధ్యక్షులు రాజు, గంగపుత్ర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**రాయికల్ జూన్ 03 (ప్రజామంటలు):** రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో శనివారం రోజున తెలంగాణ దశాబ్ది వేడుకలలో భాగంగా రైతు దినోత్సవం కార్యక్రమంలో రైతు వేదికలో రైతులతో నిర్వహించిన సమావేశానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ స0జయ్ కుమార్ హాజరై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదం నుండి ప్రారంభమై నేడు దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని కార్యక్రమాలలో అగ్ర భాగాన ఉందని అన్నారు. నేడు తెలంగాణ ఆచరిస్తున్న ప్రతి పథకాన్ని దేశం అనుసరిస్తుందని దేశానికి మార్గదర్శకంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పథకాలు దేశంలో అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని అబ్ కి బార్ కిసాన్ సర్కార్ నినాదంతో ఢిల్లీ రాజకీయాలలో కేసీఆర్ అడుగుపెట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో రైతుల జీవన విధానంలో మార్పు వచ్చిందని అన్నారు. 9 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో రైతుల అభివృద్ధి సంక్షేమానికి చేసిన కృషిని వివరించే ఉద్దేశంతోనే రైతు దినోత్సవం ప్రతి రైతువేదికలలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. భూపతిపూర్ గ్రామానికి గడిచిన తొమ్మిది సంవత్సరాలలో 47 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. గతంలో ఇంత పెద్ద మొత్తంలో నిధులు వచ్చేవా?! అని ప్రశ్నించారు. చర్చకు సిద్ధం అని సవాల్ చేశారు. జగిత్యాల నియోజకవర్గంలో 2014 ముందు 23 వేల ఎకరాలలో పంట సాగు చేస్తే నేడు 59 వేల ఎకరాలలో పంట సాగు అవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే సరిపోదని ప్రశ్నిస్తే పనులు కావని పని





చేయాలని సంకల్పం నిబద్ధత ఉంటేనే పనులు జరుగుతాయని ముఖ్యమంత్రి సంకల్ప బలంతోనే నేడు తెలంగాణ రాష్ట్రం దేశంలో అన్ని రంగాల్లో అగ్ర బాగాన నిలిచిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భూముల ధరలు పెరిగాయని రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు, కరెంటు, తదితర మౌలిక వసతులు కల్పన ద్వారానే భూముల ధరలు పెరిగాయని ముఖ్యమంత్రి కృషి వల్లనే అని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం రాకముందు వరి ధాన్యం సాగులో తెలంగాణ దేశంలో 13వ స్థానంలో ఉండేదని నేడు రెండవ స్థానంలో ఉందని అన్నారు.రైతు బాగుంటేనే కూలీలు వ్యాపారులు రాష్ట్రం దేశం బాగుంటుందని రైతు పక్షపాతి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. ధరణి, కొత్త పాస్ పుస్తకాల ఆవిష్కరణ ద్వారా రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరికిందని కొన్ని సమస్యలు ఉండడం సహజమని కానీ ఊహించనంత పనులు తెలంగాణ రాష్ట్రంలో జరిగాయని ఆలోచన చేయాలని అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు ఏర్పాటు చేసి, రైతులకు క్షమాపణ చెప్పి, పెట్రోల్, డీజిల్, ఎరువుల ధరలు పెంచి రైతుల నడ్డి విరిచే ప్రయత్నం చేసే కేంద్ర బీజేపీ సర్కారు పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, రైతు నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ కి రైతుల మద్దతు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జడ్పిటిసి అశ్విని జాదవ్, మండల పార్టీ అధ్యక్షులు కోల శ్రీనివాస్,స్థానిక సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, పిఎసిఎస్ చైర్మన్లు ఏనుగు మల్లారెడ్డి, ముత్యంరెడ్డి, రాజిరెడ్డి, రైతు బంధు సమితి మండల, జిల్లా సభ్యులు మోహన్ రావు, రాజన్న, పొలాస ఏడిఆర్ శ్రీనివాస్, సర్పంచుల ఫోరం శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు దేవేందర్, నాయకులు రంజిత్, హరీష్, గోపి, తిరుపతి, ఏవో ముక్తేశ్వర్, హార్టికల్చర్ అధికారిని స్పందన, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో రైతే రాజు

**జనగామ జూన్ 03 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో రైతే రాజు అని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా (21) రోజులు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే ఈరోజు రైతు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. రూరల్ డెవలప్మెంట్,ఉద్యానవన శాఖ కమిషనర్ ఎం. హనుమంతరావు, జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, డీసీపీ సీతారాం లతో కలిసి జనగామ మండలం వడ్లకొండ, కొడవటూర్ గ్రామలల్లో రైతు వేదికలలో జరిగిన రైతు దినోత్సవంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... దేశంలో ఎక్కడలేని విధంగా రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరెంటు, గిట్టుబాటు ధర, వ్యవసాయ రంగ యంత్రాలపై సబ్సిడీ రుణాలు, పంటలపై వివిధ రకాల రాయితీలు తదితర పథకాలు ప్రవేశపెట్టి, సాగులో ఉన్న ప్రతి గుంట భూమికి సాగునీరు అందించేందుకు గాను ప్రాజెక్టులు, కెనాల్స్, చెరువులు, కుంటల ద్వారా నిరందించడం జరుగుతుందన్నారు ఇలా రైతుల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు,రూరల్ డెవలప్మెంట్, ఉద్యానవన శాఖ కమిషనర్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ.... రైతు దినోత్సవంలో భాగంగా రైతుల కోసం



రైతు వేదికల ద్వారా వివిధ రకాల సమస్యలు పరిష్కరించు కోవడం కోసం రైతు వేదికలను కేంద్రంగా ఉంచుకొని సలహాలు, సూచనలు తీసుకోవాల్సిందిగా అన్నారు. జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ.... తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈరోజు రైతు దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని ప్రతి గ్రామాల్లో ఉన్న రైతు వేదికల ద్వారా ఈ కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వం నుండి రైతులకు అందే సౌకర్యాల గురించి వివరించడం జరుగుతుందని రైతులు ఎలాంటి సమస్యలు ఉన్న వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపాలని రైతు బీమా రైతు బంధు రైతుకు సంబంధించిన వివిధ రకాల రాయితీ రుణాల భీమాల గురించి అధికారులు వివరించడం జరుగుతుందని అన్నారు. అంతకుముందు రైతులు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, కమిషనర్ ఎం హనుమంతరావు, జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, రైతు బంధు అధ్యక్షుడు రమణారెడ్డి, ఎడ్ల బండ్ల, ట్రాక్టర్స్ డప్పు వాయిద్యాల కోలాటాలు, ఒగ్గుడోలు ప్రదర్శనలతో ఊరేగింపుగా రైతు వేదికల వద్దకు చేరుకుని కొడవటూరు రైతు వేదికను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, ఎంపీపీ కళింగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దే సిద్ధి లింగం, జడ్పిటిసి నిమ్మతి దీపిక, పిఏ ఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి, రైతు కోఆర్డినేటర్ ప్రమోద్, వడ్లకొండ సర్పంచ్ బి శారద, కోడవటూరు సర్పంచ్ జి. సతీష్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, ఎంపీపీ నాగజ్యోతి, ఉద్యానవన శాఖ అధికారిని కేఆర్ లత, డిఐఓ బి శ్రీనివాస్ తాసిల్దార్, ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భూ పోరాటాలకు సంపూర్ణ మద్దతు తెలిపిన అఖిలపక్ష పార్టీలు

**జనగామ జూన్ 03 (ప్రజామంటలు):** భూ పోరాటంపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్టే బుల్ సమావేశం సాంబరాజు యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ




సమావేశంలో జిల్లాలో నిర్వహిస్తున్న భూ పోరాటాలపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తీర్మానాన్ని ఉద్దేశించి రాపర్తి రాజు కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు లాకావత్ లక్ష్మీనారాయణ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం లింగాజి, బిఎస్పీ పార్టీ జిల్లా ఇంఛార్జి నిర్మాల రత్నం టిడిపి జిల్లా బాధ్యులు రామినీ హరీష్ ప్రముఖ వైద్యులు డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ.... జిల్లాలో బి.ఆర్.ఎస్. అధికార పార్టీ అండదండలతో ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకున్న భూ బకాసురుల నుండి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని, భూ పోరాటం చేస్తున్న సి.పి.ఎం. నేతలపై, పేదలపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూపోరాటంపై కక్షపూరితంగా వ్యవహర్తిస్తున్న ప్రభుత్వ తీరును ఎండగడుతూ భూపోరాటంపై జరుగుతున్న నిర్భందానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు డిమాండ్స్ చేశారు. ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇండ్ల పట్టాలు వేయాలి. భూకబ్జా దారులు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి.బచ్చన్నపేట భూపోరాటంలో అక్రమంగా 30 మంది పేదలపై, సి.పి.ఎం. నేతలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి. జైల్లో ఉన్న 7 గురిని విడుదల చేయాలి. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న గిరబోయిన అంజయ్య పై కేసును నమోదు చేసి, అరెస్టు చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, సింగారపు రమేష్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జోగు ప్రకాష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ మల్లారెడ్డి, బిఎస్పీ పార్టీ నియోజవర్గ ఇన్చార్జి జేరిపోతుల కుమార్, సిపిఎం ప్రజా సంఘాల జిల్లా పట్టణ నాయకులు బాల్నే వెంకట మల్లయ్య, రామావత్ మీట్య నాయక్, దూసరి నాగరాజు, సందీప్ కుమార్, తేజావత్ గణేష్ నాయక్, పల్లెర్ల లలిత, పందిళ్ళ కళ్యాణి, చీర రజిత, పల్లెర్ల శంకర్, గంగరబోయిన మల్లేష్ రాజ్, బూడిద అంజమ్మ, వడ్లకొండ సుధాకర్, కళ్యాణం లింగం ఎండి అజారుద్దీన్ వడ్డేపల్లి బ్లెస్సింగ్ వేల్పుల రాములు అన్నబోయిన రాజు గట్టయ్య మహేందర్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్యాతం “నందుకు” కెనడాలో మాస్టర్స్ పట్టా

**జగిత్యాల జూన్ 03 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రానికి చెందిన ఖ్యాతం నందకిషోర్ కు “కెనడా యూనివర్సిటీ ఆఫ్ విండ్సర్ “నుండి మాస్టర్స్ పట్టా పొందాడు. 2021 -22 విద్యా సంవత్సరంలో చేరిన నందకిషోర్



పట్టా తీసుకోవడం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలిపారు. నందకిషోర్ తల్లిదండ్రులు జగిత్యాల శ్రీవాణి సహకార జూనియర్ కళాశాలలో క్యాతం సంగీత వేణుగోపాల్ ఉపన్యాసకులుగా పనిచేస్తున్నారు. తమ కుమారుడు కెనడా యూనివర్సిటీ నుండి మాస్టర్స్ పట్టా పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా భారతీయ నాగరిక విద్యా సమితి విద్యా సంస్థల బాధ్యులు, కాసుగంటి జగదీష్ చందర్ రావు, ఎం. వి. నరసింహారెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఈ సందర్భంగా నందకిషోర్ కు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## లయన్స్ క్లబ్ బి బాయిజ్ ఆధ్వర్యంలో

# అన్నప్రసాద వితరణ

**జనగామ జూన్ 03 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ జనగామ బీ బాయిజ్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుడు పసునూరి ప్రవీణ్ రెడ్డి కుమార్తె అన్విత రెడ్డి జన్మదినం పురస్కరించుకొని స్థానిక శ్రీ రాజరాజేశ్వర అనాధ వృద్ధా



శ్రమంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. తన పుట్టిన రోజు సందర్భంగా వృద్ధులకు అన్న ప్రసాద వితరణ చేసిన అన్విత రెడ్డి కుటుంబ సభ్యులను భగవంతుడు గొప్పగా ఆశీర్వదించాలని లబ్ధిదారులు వృద్ధులు కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బుక్క బాల భరద్వాజ్, కోశాధికారి కొడిపాక బాలరాజ్, క్లబ్ విస్తరణ చైర్మన్ కన్నా శ్రీనివాస్ ప్రవీణ్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పన్నీరు సృజన్ చంద్ర పుట్టిన రోజు

## వర్ధన్ ఆశ్రమంలో బియ్యం, స్వీట్స్ పంపిణీ

**జనగామ జూన్ 03 (ప్రజామంటలు)**: జనగామ పట్టణానికి చెందిన పన్నీరు సృజన్ చంద్ర పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు పన్నీరు ప్రసాద్ రాధిక వర్ధన్ ఆశ్రమంలో 25 కిలో బియ్యం స్వీట్స్ పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ



భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా వారి గ్రామాల్లో మండల స్థాయిలో జిల్లా స్థాయిలో సమాజంలో మనలా జీవిస్తున్న రోడ్ సైడ్ నిరాశ్రయులకు నిరుపేద కుటుంబాలకు వృద్ధులకు చిన్న పిల్లలకు సంవత్సరంలో ఒక్కరోజైనా ఒక పూట ఆకలిని తీర్చాలని ఆకలి చావు లేకుండా నియంత్రణ లక్ష్యంగా పనిచేద్దాం ప్రజల్లో యువతలో చైతన్యం రావాలి. ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని అన్నారు. ఈ సందర్భంగా సేవ కార్యక్రమంలో వర్ధన్ ఆశ్రమ నిర్వాహకులు కత్తుల లక్ష్మీ బాలికలకు నీడనిచ్చి విద్యాభ్యాసం అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారని కొనియాడారు.

## కుందారంలో తెలంగాణ రైతు

# దినోత్సవ దశాబ్ది ఉత్సవాలు

**జనగామ జూన్ 03 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం కుందారం గ్రామ రైతు వేదికలో తెలంగాణ రైతు దినోత్సవ దశాబ్ది ఉత్సవాలు శనివారం నిర్వహించారు. సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ఈ సందర్భంగా అవగాహన కలిగించారు. పాడి రైతులకు



జొన్నలపై 50% సబ్సిడీ, మినరల్ మిక్చర్ పై 50% సబ్సిడీ, కాల్షియం పై 50% సబ్సిడీ, దానపై 75% సబ్సిడీ, విజయ పాల కేంద్రంలో పాలు పోసే పాడి రైతు ఆడపిల్ల కూతురు పెళ్లి కట్నం కింద ఐదు వేల రూపాయలు, పాడి రైతు మరణిస్తే వైకుంఠధామం కింద 5 వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు బత్తుల బిక్షపతి, వేతన కార్యదర్శి సురుగుల భాస్కర్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆగరాజు, టిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు వైరు యాకన్న, సీనియర్ నాయకులు అంతగల్ల రామచందర్, పాలకేంద్రం మాజీ అధ్యక్షులు పాలమాకుల నర్సయ్య పాల్గొన్నారు.



## కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న అర్చకులు

### పాల్గొన్న గంగు ఉపేంద్ర శర్మ

**కోరుట్ల టౌన్ మే 03 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దూప, దీప నైవేద్య పతకం కిందవిప్రహిత బ్రాహ్మణ సదన్ ప్రారంభించిన అనంతరం వేద పండితులకు, అర్చకులకు ఇచ్చే గౌరవ భృతి 5000 వేల నుండి 10,000 పెంచుతూ నిర్ణయం తీసుకున్నందుకు తెలంగాణా జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, దూప దీప నైవేద్య ఆర్థిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎటూరి ఆంజనేయ చార్య అర్చక వెల్ఫేర్ బోర్డు సభ్యులు జక్కాపురం నారాయణ స్వామి ముఖ్యమంత్రి కేసీర్ కు మరియు ప్రభుత్వ ముఖ్య సలహాదారు కే.వి. రమణచారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కేసీర్ చిత్ర పటానికి పాలాభిషేఖం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీర్ ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమానికి ఎన్నో పతకాలను తీసుకువచ్చి వారి బాగోగులు చూసుకుంటున్నదని కేసీర్ గొప్ప దార్శనీకుడని అర్చకుల పట్ల ఆయనకు ఉన్న అభిమానం అపారమైనదని అన్నారు. తర్వాత ఏటూరి ఆంజనేయ చార్య, జక్కాపురం నారాయణ స్వామి మాట్లాడుతూ.... అర్చకుల గురించి ఆలోచించి వారి సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వానికి మా అర్చకులు అందరూ రుణ పడిఉంటారని ముఖ్యమంత్రి కేసీర్ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో తులాతూగుచు రాజకీయ పరంగా ఉన్నత పదవులలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగరాజు మహేంద్ర చారీ, ప్రధాన కార్యదర్శి అల్వాల ఆత్మరాం, కోశాధికారి చెరుకు శ్యామ్ శర్మ, సహాయ కార్యదర్శి ఫణీంద్ర శర్మ, అర్చక సమాఖ్య కార్యదర్శి గోవర్ధన్ యాజిత్ పాల్గొన్నారు.

## రైతును రాజును చేయడమే తెలంగాణ ప్రభుత్వం విధానం

**ఎల్కతుర్తి జూన్ 03 (ప్రజామంటలు):** మండలంలోని తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన దశాబ్ది ఉత్సవాల వేడుకల్లో భాగంగా ఈరోజు రైతు దినోత్సవం సందర్భంగా ఎల్కతుర్తి బస్టాండ్ కుడలి వద్ద హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు రైతులు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ.... తెలంగాణ ఇప్పుడు దేశానికి అన్నపూర్ణ వంటిదని రైతును రాజును చేయడమే తెలంగాణ



ప్రభుత్వ లక్ష్యమని అన్నారు ఎల్కతుర్తి రైతు వేదికలో జరిగిన రైతు దినోత్సవ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న స్థానిక ఎల్కతుర్తి సర్పంచ్ నిరంజన్ రెడ్డి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి సర్పంచులు కుడితాడి అనిత రాజు రమా ప్రసాద్ ఎంపీటీసీలు రజిత రవీందర్, రజనీ వెంకన్న, గొర్రె ఆదం, ఏఈ రాజకుమార్, రైతు కోఆర్డినేటర్ వెంకటేష్ యాదవ్, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గొడిశాల సమ్మయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు జంగం రాజు, నోడల్ ఆఫీసర్లు దామెర, కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, రైతులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హెూమ్ డాన్స్ అకాడమీ ద్వారా పిల్లలకు సమ్మర్ క్యాంప్

**మెట్‌పల్లి జూన్ 03 (ప్రజామంటలు):** మెట్‌పల్లిలో హెూమ్ డాన్స్ అకాడమీ ద్వారా పిల్లలకి సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా 40 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ నిర్వహణలో డాన్స్ మాస్టర్ పృథ్వీరాజ్ ఏడు సంవత్సరాలుగా మెట్ పల్లిలో ఈ డాన్స్ అకాడమీ నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు 100 మందికి పైగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రతి సంవత్సరం కూడా పిల్లలకి శిక్షణ ఉంటుంది నిన్న జరిగిన



కార్యక్రమంలో డాన్స్ మాస్టర్ పృథ్వీరాజ్, సన్నీ, శ్రీకాంత్, సంతోష్, ప్రణీత్ కలిసి ఈ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. పిల్లల ప్రోగ్రాం అనంతరం వారికి సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది దీంట్లో పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు బాలాజీనగర్‌లో ఉచిత వైద్య, ఆరోగ్య శిభిరం

**సికింద్రాబాద్ జూన్ 03 (ప్రజామంటలు):** బాలాజీనగర్ లోని అరుంధతి నగర్ సీ.ఆర్.పీ.ఎఫ్ క్యాంపస్ లో ఈనెల 4 ఆదివారం కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సీ.ఎస్.ఆర్ సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు పద్మారావునగర్‌కు చెందిన జనహిత సేవాట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అభయ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన గైనకాలజీ, జనరల్




మెడిసన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్స్ వైద్య నిపుణులు పేషంట్లకు డయాబెటిస్, బీపీ, వెయిట్, ఈసీజీ, ఫిజియోథెరపీ వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను కూడ ఇస్తారని వారు పేర్కొన్నారు. బాలాజీ నగర్ తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# ధర్మపురి నియోజకవర్గంలో వైభవంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

### నర్సయ్య పల్లెలో రైతు దినోత్సవం

### ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కొప్పుల ఈశ్వర్

### ఉత్తమ రైతులను సన్మానించిన మంత్రి

**ధర్మపురి జూన్ 03 (ప్రజామంటలు):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో రెండవ రోజు రైతు దినోత్సవంలో భాగంగా ధర్మపురి పట్టణంలో నంది చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు రైతులతో కలిసి ఎడ్ల బండ్ల తో ర్యాలీలో పాల్గొని, ధర్మపురి మండలం నర్సయ్య పల్లెలోని రైతు వేదికలో జగిత్యాల జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... వ్యవసాయ రంగానికి నేడు తెలంగాణ దేశానికి దిశానిర్దేశనం చేస్తున్నదని, తెలంగాణలో అమలవుతున్న విధంగా రైతు సంక్షేమ విధానాలు తమ రాష్ట్రాలలోనూ అమలు చేయాలని రైతులు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెస్తున్నారు.

### రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కొప్పుల

తెలంగాణ వచ్చిన తర్వాత 24 గంటలు విద్యుత్ సరఫరా, పంట పెట్టుబడి కోసం ఎకరానికి 10 వేల ఆర్థిక సాయం ఇస్తున్నది కెసిఆర్ ప్రభుత్వం. ప్రతి ఎకరాకు సాగు నీరు, బీడు భూములు మొత్తం మాగాణి చేయాలన్నదే గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ముఖ్యమంత్రి అయ్యాకా దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణ గా తెలంగాణ అభివృద్ధి సాధించిందని, తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులకు అండగా ఉంటు, వారి అభివృద్ధికి చేయూత అందిస్తుందని మంత్రి అన్నారు. ఒకప్పుడు సంక్షోభంలో కూరుకొని అల్లాడిన తెలంగాణ వ్యవసాయానికి తిరిగి జవజీవాల ను అందించడంలోనూ, నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడే రైతుల్లో తిరిగి ధైర్యాన్నీ, ఆత్మవిశ్వాసాన్ని నింపడంలోనూ ప్రభుత్వం పూర్తిగా సఫలీకృతమైంది.

నాడు కరువు కాటకాలతో అలమటించిన తెలంగాణ నేడు సుజల, సుఫల, సస్యశ్యామల అవుతుంది. రాష్ట్రంలోని కర్షక సోదరులు అంతా కేసీఆర్ ను రైతు బాంధవుడిగా కొలుస్తున్నారని, నిండు హృదయంతో ఆశీర్వదిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు వ్యవసాయం, వ్యవసాయ అనుబంధాల రంగాలకు అప్పటి ప్రభుత్వాలు అరకొర నిధులు మాత్రమే ఖర్చు చేసేవారని, కాని రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుంచి తెలంగాణ ప్రభుత్వం 20 రేట్లు నిధులు అధికంగా ఖర్చు చేస్తుందని, అలాగే ఏ రాష్ట్రంలో లేని రెట్లు వరి విస్తీర్ణం పెరిగింది. అంతే కాదు ఉమ్మడి రాష్ట్రంలో మండలానికి ఇద్దరు లేదా ముగ్గురు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఉండే వారు, కాని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి 5 వేల ఎకరాలకు ఒక క్లస్టర్ ను ఏర్పాటు చేసి, ఒక్కో క్లస్టర్ కు ఒక వ్యవసాయ విస్తీర్ణ అధికారిని నియమించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల మంది రైతులు దాశాబ్ది




విధంగా రైతుల తరపున 12 వందల కోట్లు విధ్యుత్ సంస్థలకు చెల్లించి ఉచిత కరెంట్ అందిస్తున్నారు. ప్రపంచం లోనే రైతు బంధు పథకం అమలు చేస్తూ, రైతు భీమాను చెలిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిది, పట్టా భూమి కలిగి ఉన్న ప్రతి రైతుకు రైతు బంధు అమలు అవుతుందని మంత్రి గుర్తు చేశారు, గతంలోనూ ప్రభుత్వాలు పాలించినప్పటికి రైతు కుటుంబాలు ఏనాడు సంతోషంగా లేవని, కొందరు రాజకీయంగా ఎదుర్కోనలేక దురుద్దేశ్యంతో ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని, నిజాలను కూడా నిజం అని ఒప్పుకోవడం వారికి కష్టంగా వుందన్నారు. తెలంగాణ రైతాంగానికి ముఖ్యమంత్రి గారు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీళ్లు అందుతున్నది ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కనిపించడం లేదా, రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణలో వ్యవసాయం రూపు రేఖలు పూర్తిగా మారాయని, ఒక్క ధర్మపురి నియోజకవర్గంలోనే మూడు వేడుకల్లో పాల్గొంటున్నారు. జగిత్యాల జిల్లాలో మొత్తం 71 రైతు వేదికలు ఏర్పాటు చేసి రైతులకు సలహాలు, సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుంది. ఇటీవల జిల్లాలో అకాల వర్షాలతో నష్ట పోయిన 380 మంది రైతులకు ప్రభుత్వం 53 లక్షలు పరిహారం అకౌంట్ లో జమ కావడం జరిగింది. రెండో విడత కింద 38 కోట్లు పంట నష్టం అంచనా వేయడం జరిగింది. నిలువెల్లా రైతు స్వభావాన్ని నింపుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రైతుల కళ్ళలో దీనత్వం తొలిగి, ధీరత్వం తొణికిసలాడుతున్నదని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఉత్తమ రైతులకు మంత్రి శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్, మున్సిపల్ చైర్మన్ సంగి సత్తమ్మ, ఎంపిపి చిట్టిబాబు, జెడ్పీటీసీ బత్తిని అరుణ, వ్యవసాయ శాఖా అధికారులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌కు జలహారం గౌరవెల్లి ప్రాజెక్ట్

### రైతును రాజు చేయడమే ప్రభుత్వ విధానం

### ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

**హుస్నాబాద్ జూన్ 03 (ప్రజామంటలు):** తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 3 రైతు దినోత్సవం కార్య క్రమంలో ఈరోజు హుస్నాబాద్ రైతు వేదికలో ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పాల్గొన్నారు. స్వరాష్ట్రం సాధించిన నాటినుండి తెలంగాణలో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్ని రంగాలలో గడిచిన తొమ్మిది ఏళ్లలో విశేష అభివృద్ధి జరిగిందని అన్నారు. ముఖ్యంగా సీఎం కేసీఆర్ రైతులకు రైతుబంధు, రైతు బీమా కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగిందని వ్యవసాయాన్ని లాభ సాటిగా చేయడం కోసం ప్రతిక్షణం కృషి చేస్తున్నారని అందులో భాగంగానే సకాలంలో పంటలు విత్తు కోవడం ద్వారా అతివృష్టి అనావృష్టి , చీడపీడల నుంచి పంటలను కాపాడుకొని వ్యవ సాయం లాభసాటిగా మార్చుకొని, తలసరి ఆదాయం పెంచుకొని రైతు అభివృద్ధి చెందుతాడని కేసీఆర్ భావిస్తున్నారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనటువంటి ఎన్నో అభివృద్ధి పథకాలు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారని రైతు వేదికల ద్వారా రైతులందరూ ఒక దగ్గర కూర్చుని చర్చించుకుని నూతన పద్ధతిలో వ్యవసాయాన్ని చేసుకోవాలని సూచించారు. ఎవరైనా రైతులకు కల్తీ విత్తనాలు అమ్మినా, కల్తీ ఎరువులు అమ్మిన అధికారులకు సమాచారం అందించాలని అలాంటి వారిపై



కఠినమైన చర్యలు తీసుకోబడతాయని ఎమ్మెల్యే అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు గత ప్రభుత్వాలు కేవలం ఒక్క టిఎంసి సామర్థ్యంతో నిర్మాణం తలపెట్టారని అది కూడా వర్షాలు పడి వరదలు ఎక్కువగా వస్తే అప్పుడు నిండే ఉద్దేశంతో నిర్మించ తలచారన్నారు కానీ, తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ దాన్ని కాళేశ్వరం మరియు మిడ్ మనేరు ద్వారా నీటిని మళ్లించి గౌరవెల్లి ప్రాజెక్టులో 365 రోజులు నీళ్లు ఉండేలాగా అలాగే 10 టీఎంసీల సామర్థ్యం ఉండి హుస్నాబాద్ కు ఒక జీవ ధార లాగా ఉండేటట్లుగా నిర్మాణం చేయడం జరిగిందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా హుస్నాబాద్ నియోజకవర్గంలో భూములు సస్యశ్యామలం అవుతాయని అన్ని పంటలు పండే విధంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో భూములు ఉన్నాయని అలాగే నూతన విధానాలతో ప్రయోగాలు చేసి పంటలు పండించే రైతులు ఉన్నారని వారందరికీ గౌరవెల్లి ప్రాజెక్టు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న వైస్ చైర్మన్ అయిలెని అనిత, మున్సిపల్ కౌన్సిలర్ బోజ రమాదేవి, సింగిల్ విండో చైర్మన్ బొల్లి శెట్టి శివయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

### నేడు సూర్యపేటలో తెలంగాణ జనసమితి 3వ ప్లీనరీ విజయవంతం చేయాలని

# టిజెఎస్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి పిలుపు

**బుగ్గారం జూన్ 03 (ప్రజామంటలు):** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాల రథ సారధి ఆచార్య కోదండరామ్ స్థాపించిన తెలంగాణ జనసమితి పార్టీ మూడవ ప్లీనరీ ఆదివారం ఉదయం 10-00 గంటలకు సూర్యాపేటలోని అంతటి విజయ గార్డెన్స్ లో జరుగుతుందని తెలంగాణ జనసమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి తెలిపారు. ఇట్టి ప్లీనరీకి పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, స్వచ్ఛందంగా తరలివచ్చి విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

ఈ సందర్భంగా శనివారం చుక్క గంగారెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ అమరవీరుల ఆశయాల సాధన కోసం తెలంగాణ జనసమితి కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన జర్నలిస్టులు, రచయితలు, కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉద్యోగులు, విద్యావంతులు, ప్రజాసంఘాలు, కులసంఘాలు, ఇలా సబ్బండ వర్గాల ప్రజలు ఉద్యమాకారులై పోరాడి తెచ్చుకున్న




తెలంగాణ స్వరాష్ట్రంలో కొందరికి మాత్రమే తప్ప అందరికీ అన్యాయం జరిగిందన్నారు. ఇంకా కూడా జరుగుతోందన్నారు. కనీసం ఉద్యమకారులకు, జర్నలిస్టులకు కూడా గుర్తింపు, స్వేచ్ఛ, భావజాల హక్కు కూడా లేకుండా పోయిందన్నారు. తెలంగాణలో సబ్బండ వర్గాల ప్రజలు మరోసారి తిరగబడి ఐకమత్యంతో పోరాడితే తప్ప అమరవీరుల ఆశయాలు నెరవేరే పరిస్థితి లేదన్నారు.

యువతీయువకులకు రావాల్సిన ఉద్యోగాలు రాకపోవడం బాధాకరం అన్నారు. అందుకే ఉద్యమకారులను అందరినీ ఏకం చేసే దిశగా ఉద్యమాల రథ సారధి ప్రొఫెసర్ యం. కోదండరాం స్థాపించిన తెలంగాణ జనసమితి కృషి చేస్తుందన్నారు. రాజకీయాల కతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఉద్యమ కారులు స్థాపించిన తెలంగాణ జనసమితిని ఆశీర్వదించి కలిసి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రైతు సంక్షేమం కోరుకునేది కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే

**జనగామ జూన్ 03 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు రైతు దినోత్సవంను పురస్కరించుకుని జనగామ మండలంలోని పెంబర్తి రైతు వేదిక క్లస్టర్ పరిధి స్పెషల్ ఆఫీసర్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి మంజుల పెంబర్తి క్లస్టర్ పరిధిలో అభివృద్ధి నివేదిక వివరిస్తూ మొత్తం క్లస్టర్ లో 2263 మంది రైతులకు 20,58,08,230 కోట్ల రూపాయలు, జిల్లాలో 1,68,296 మంది రైతులకు 1757,87,15,816 కోట్ల రూపాయలు రైతులకు అందాయన్నారు. రైతు భీమా ద్వారా 41 మంది రైతులకు 2 కోట్ల 5 లక్షలు రైతు నామినీలకు చెల్లించినట్లు తెలిపారు. జనగామ జిల్లాలో 2304 మంది రైతులకు 1152 కోట్ల రూపాయలు చెల్లించినట్లు వివరించారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా 104 మంది రైతులకు 59,25,273 లక్షల యంత్ర పరికరాలు సబ్సిడీపై అందించినట్లు తెలిపారు. విద్యుత్ సబ్సిడీ కింద 31 కోట్ల 9 లక్షల 43 వేల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. క్లస్టర్




పరిధిలో 63.28 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగవుతున్నట్లు తెలిపారు. ఆర్డీవో మధు మోహన్ రైతులతో ముచ్చటించారు. ప్యాక్స్ చైర్మన్ మహేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అంబాల ఆంజనేయులు మాట్లాడుతూ.... తెలంగాణ రాక ముందు రైతుల కష్టాలు అంతా ఇంత కావు అని తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ సారథ్యంలో రైతులకు రైతు భీమా,రైతు బంధు,రైతు రుణమాఫీ పథకాలతో పాటు రైతులకు ముంగిట్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతును సంక్షేమం కోసం పాటు పడే కేసీఆర్ ను ముచ్చటగా 3వ సారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఎఓ జి. మురళి రమణ, డీసీసీ స్టాఫ్ అసిస్టెంట్ కార్తీక్, ఎల్లంల సర్పంచ్ సుజాత, పెంబర్తి ఎల్లంల గ్రామాల ఎంపీటీసీలు రవి, లక్ష్మీ, రైతు సమన్వయ కమిటీ కో ఆర్డినేటర్ గోనెల సంపత్, మంద లక్ష్మణ్, మంగ ఐలయ్య, బండ సిద్ధులు, జూకంటి స్వామి, వి.ఆర్.ఏ. ఐల మల్లయ్య, సెక్రటరీ ప్రపుల్ రెడ్డి, కొండబోయిన రాజు, సంకటి ఎల్లయ్య, గంగరబోయిన కరుణాకర్, ఇబ్రహీం, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 10 న భారత్ బచావో

### జగిత్యాల జిల్లా సదస్సును విజయవంతం చేయండి

**కోరుట్ల టౌన్ మే 03 (ప్రజామంటలు):** భారత రాజ్యాంగాన్ని సములంగా నిర్వీర్యం చేసి మనుస్మృతిని మళ్లీ ఈదేశంలో కొనసాగించాలని కుట్రలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని సెక్యులరిజాన్ని కాపాడాలని మనువాద పాసిజానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్య వంతం చేసేందుకు గాను ఈ నెల 10 న జగిత్యాల జిల్లా కేంద్రం లోని రాయల్ పంక్షన్ హాల్ లో ఉదయం 10-30 నుండి నిర్వహించ తలపెట్టిన భారత్ బచావో సదస్సును మరియు అనంతరం వేసే జిల్లా నూతన కమిటీ నిర్మాణంలో అన్ని వర్గాల ప్రజలు,కుల,ప్రజా సంఘాలు వివిధ పార్టీల నాయకులు పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని శనివారం జిల్లా కేంద్రంలోని రాయల్ పంక్షన్ హాల్లో పలు సంఘాల ప్రతినిధులతో కలిసి భారత్ బచావో నాయకులు సదస్సుకు సంబంధించిన కరపత్రాలను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పేట భాస్కర్, సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, జనసేన జిల్లా కో - ఆర్డినేటర్ బేక్కం జనార్దన్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య, భారత్ బచావో జిల్లా కో-ఆర్డినేటర్ పిట్టాల నారాయణ, డివిస్పీ జిల్లా కో కన్వీనర్ నక్క నరేష్, టిపివైఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాజయ్య, నాయకులు ఎం డి నిషాన్, అజ్జు, ఇస్మాయిల్, పాము ప్రసాద్, బొల్లే రాము, బాలే రాజేష్, ఖయ్యుమ్ తదితరులు ఆవిష్కరించి సదస్సును విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.

## తండ్రిని చంపిన కొడుకుల అరెస్ట్ చేసిన పోలీసులు

**కోరుట్ల టౌన్ జూన్ 03 (ప్రజామంటలు):** కోరుట్ల మండలం సంగెం గ్రామంలో గురువారం అర్ధ రాత్రి 11-00 గంటలకు చిన్న మల్లయ్య అనే వ్యక్తిని ఆయన కుమారులు రోజు తాగి వచ్చి కుటుంబ సభ్యులను



ఇబ్బందులకు గురి చేస్తున్నాడని రోకలి బండతో కొట్టి చంపినారు. దీనితో మృతుని యొక్క సోదరులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు విచారణ చేసి కోరుట్ల సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ సతీష్ కుమార్. ఈరోజు సంగెం గ్రామ శివారులో పట్టుకొని వారివద్ద నుండి రెండు మొబైల్స్, ఫోన్లు స్వాదీనం చేసుకున్నారు. ఈ అరెస్టులో ఏ1 గా వల్లం కొండ పవన్, ఏ2 గా పున్నం కార్తీక్‌లను చూపారు. తొందరగా కేసు విచారణ చేసి నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ సతీష్ కుమార్ ను సహకరించిన సిబ్బంది సురేష్, ఎల్లయ్య, సత్తయ్య, కేశవ్ గంగాధర్, సాగర్, శ్రీను లను సీఐ ప్రవీణ్ కుమార్ అభినందించారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ
# దశాబ్ది సంబరాలు

**మహాదేవపూర్ జూన్ 03 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ సమన్వ



యంతో రైతు వేదిక వద్ద తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది సంబరాలు నిర్వహించడం జరిగింది క్లస్టర్ పరిధిలోని ఆరు గ్రామాల రైతులు వేడుకగా రైతు వేదిక వరకు ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ శ్రీపతి బాపు అధ్యక్షతన జరిగిన రైతు దినోత్సవ సభ జాతీయ గీతాలపన తో ప్రారంభమైంది అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.... మన తెలంగాణ దేశానికి అన్నపూర్ణ అనే ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సందేశాన్ని వినిపించారు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టు నీళ్ల సమస్య లేదని ప్రపంచమే గర్వించే ప్రాజెక్టు మహాదేవపూర్ మండలంలో ఉండటం గర్వించే విషయమని అన్నారు వైవిద్య వ్యవసాయం ప్రకృతి సేద్యంలో రాణిస్తున్న రైతులు ఇస్మాన్ ఖాన్ కొర్రిపల్లి ప్రశాంత్ రావు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సీఈవో రఘువరన్ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బంధం లక్ష్మారెడ్డి, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ బండం పుష్పలత, ఏఈఓ ప్రభావతి, ఏఓ ధర్మేందర్, ఎంపీడీవో ఎంపీఓ ప్రసాద్, గ్రామ కార్యదర్శిలు రైతులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై ఆగ్రహించిన ఎంపీపీ

**మహాదేవపూర్ జూన్ 03 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో రైతు వేదికలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతులతో కలిసి



ఎంపీపీ బి. రాణి సమావేశమయ్యారు సమావేశంలో రైతులు తమ సమస్యలను ఎంపీపీకి విన్నవించగా వారిపై ఆగ్రహించిన ఎంపీపీ పదేపదే మీ సమస్యలే వినాలా? అంటూ రైతులపై ఆగ్రహం వ్యక్తం చేసి సమావేశం నుండి వెళ్లిపోవాలని హుకుం జారీ చేశారు. అధికార పార్టీకి చెందిన మాజీ ఉప సర్పంచ్ మరికొందరు నాయకులు గ్రామంలోని సమస్యలను ఎంపీపీ ముందు వివరించే క్రమంలో మైకు ఇవ్వకుండా 'హే ఇక్కడ నుండి వెళ్లిపోవుండయా వెళ్లిపొండి' అంటూ సమస్యలు పట్టించుకోకుండా సమస్యలు వివరించే వారిపై ఆగ్రహం వ్యక్తం చేయడమేంటని కొంతమంది గ్రామ ప్రజలు రైతులు మండిపడ్డారు.

# రైతుల సమస్యలు పరిష్కరించాక సంబరాలు జరుపుకోండి

### కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**రాయికల్ జూన్ 03 (ప్రజామంటలు):** రైతు రుణమాఫీ, పంట రుణాలపై 4 శాతం వడ్డీ రాయితీ, ధర్మకాంట బిల్లు ప్రకారం ధాన్యం డబ్బులు, హమాలి చార్జీల చెల్లింపు, పంట నష్టపరిహారం, మద్దతు ధర, అధిక తూకం వంటి రైతు సమస్యలను పరిష్కరించి రైతు దినోత్సవ సంబరాలు జరుపుకోవాలని కరీంనగర్ పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ.... ప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించి ఉంటే రైతు దినోత్సవ వేడుకల్లో రైతులను ముందస్తుగా బైండోవర్ చేయవలసిన భయమెందుకు అని ప్రశ్నించారు. ధాన్యం సేకరణ విధానం కొత్త కాదని ఉమ్మడి రాష్ట్రం నుంచే ధాన్యం సేకరణ జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నాటి నుండి తొమ్మిది ఏళ్లుగా ధాన్యం సేకరిస్తున్న అనుభవం పాఠం నేర్పడం లేదా అని విమర్శించారు. తూకం వేసిన ధాన్యం రవాణా జరగాలంటే మిల్లర్లతో రైతులు మాట్లాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు.ధర్మ కాంటాకు ట్రక్ షీట్ కు మధ్య వ్యత్యాసం 10% ఉందని, ఈ వ్యత్యాసమే రైతులను రైస్ మిల్లర్లు దగా చేయడమే అని ధర్మకాంట రసీదును ఎందుకు బహిర్గతం చేయడం లేదని అన్నారు. ఇది మీ నిర్లక్ష్యమా? రైస్ మిల్లర్లతో మిలాఖత్ అయ్యారా? అని అధికారులను ప్రశ్నించారు. పంచాయితీ పనులకు బిల్లులు రాక సర్పంచులు సమస్యలు ఎదుర్కొంటున్నారని దశాబ్ది ఉత్సవాల ప్రచారాలకు 1000 కోట్లు నిధులు కేటాయించే బదులు పంచాయతీ బిల్లుల చెల్లింపులకు కేటాయిస్తే సర్పంచుల సమస్యలు పరిష్కారం అయ్యేవని ఎద్దేవా చేశారు. రైతు సమస్యలు, పంట రుణమాఫీ చేపట్టకుంటే రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఓట్లు అడిగే హక్కు లేదని పేర్కొన్నారు. భారత ఆహార సంస్థ నుండి క్వింటాలకు 5 రూపాయల చొప్పున అమాలి చార్జీలను రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తున్నారని రైతులకు అమలు చార్జీలు



చెల్లించాలని సూచించారు.పాలన సౌలభ్యం కోసం 23 కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం నూతన ఉద్యోగాలను పెంచాల్సింది పోయి సర్దుబాటు చేశారే తప్ప కొత్త ఉద్యోగాలు చేపట్టలేరన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుండి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఏక్కడ కూడా నీళ్లు రావని ఎస్సారెస్పీ నీళ్లతోనే పంట సాగు జరుగుతుందని గడిచిన తొమ్మిదేళ్ల నుండి కాలువల మరమ్మత్తులు,లష్కరులు లేక నీరు నిరుపయోగంగా పోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దశాబ్ద ఉత్సవాలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమై అయినప్పటికీ రైతుల సమస్యలు విత్తన, ఎరువుల రాయితీ, రుణమాఫీ, పంట రుణాలపై 4 శాతం వడ్డీ రాయితీ, దీర్ఘ, మద్యస్థ పంట రుణాలపై వడ్డీ రాయితీ, వ్యవసాయ పరికరాల రాయితీ, ఎలక్ట్రిక్ బిల్లు ద్వారా రైతులకు బిల్లులు చెల్లింపు, హమాలి చార్జీల చెల్లింపు, పంట నష్ట పరిహారం, మద్దతు ధర, రవాణా, అధిక తూకం వంటి సమస్యలను పరిష్కరించి సంబరాలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు మ్యాకల రమేష్, రవీందర్ రావు, ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యేడి మహిపాల్ రెడ్డి, నాయకులు కొమ్ముల ఆదిరెడ్డి, చింతలపల్లి గంగారెడ్డి, బాపు రపు నరసయ్య, ఎద్దండి దివాకర్, మున్ను, బత్తిని భూమయ్య, కడకుంట్ల నరేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతో పోరాడితేనే మంచి ఫలితాలు

### వచ్చే ఎన్నికలే లక్ష్యంగా ముదిరాజులు ఏకం కావాలి

**జగిత్యాల జూన్ 03 (ప్రజామంటలు):** ముదిరాజ్ కులస్తుల్లో ఉన్న అనైక్యతతోనే అన్ని రంగాల్లో వెనుకబడి పోతున్నామని వచ్చే ఎన్నికలే లక్ష్యంగా ముదిరాజులు ఏకం కావాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు




పులి నర్సయ్య ముదిరాజ్ పిలుపునిచ్చారు. శనివారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో పులి నర్సయ్య మాట్లాడారు. తెలంగాణ ఫిషరీష్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పిట్టల రవీందర్ ను నియమించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు నర్సయ్య కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అధిక సంఖ్యలో ముదిరాజ్ కులస్తులు ఉన్న అభివృద్ధికి నోచుకోలేదన్నారు. అలాగే జగిత్యాల జిల్లాలో ఒక లక్ష్య పదివేల మంది ముదిరాజ్ కులస్తులు ఉన్నారన్నారు. జగిత్యాల నియోజకవర్గములో 24 వేల మంది ఉన్నా అభివృద్ధి ఫలాలు చేరడం లేదన్నారు. ఇందుకు మనలో ఐక్యత లోపం తోనే ప్రభుత్వాలు, పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. గ్రామస్థాయిలో మన కుల సంఘాలు ఉన్నాయని అయినా పాలకులకు మన కులస్తులపై దృష్టి సారించలేక పోయారన్నారు. ముదిరాజ్ కులస్తుల్లో ఐక్యత కోసం నిరంతర ప్రకీయను చేపట్టనున్నామని నర్సయ్య తెలిపారు. ముదిరాజుల హక్కుల సాధన కోసం, ఐక్యత కోసం తమ పోరాటం ఆగదని అన్నారు. వచ్చే ఎన్నికలే లక్ష్యంగా ముదిరాజులు ఏకం కావాలని పులి నర్సయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైలు ప్రమాదంలో మృతి చెందిన 250 మందికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మెఫా క్యాలండర్ ను, డైరీని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి ఉత్తమ్ మహేష్, మేపా జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ నర్సయ్య, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, గండి రమేష్, నెల్లి చందు, మల్యాల మండల అధ్యక్షులు దొంతరవేని శేఖర్, పెద్ద గంగారాం, రవీందర్, పులి మహేష్, నర్సయ్య తోపాటు పలువురు ఉన్నారు.

# రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కెసిఆర్

### మన తెలంగాణ.... దేశానికే అన్నపూర్ణ....
### దేశంలో వ్యవసాయానికి 24 గంటల కరెంటు సరఫరా
### చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం....
### రైతు భీమ, రైతు బంధు పథకాలు రైతులకు వరం...

**చిల్పూర్ జూన్ 03 (ప్రజామంటలు):** మండలంలోని రాజవారం, చిన్నపెండ్యాల, దేశాయి తండా మరియు నష్కల్, వంగలపల్లి రైతు వేదిక క్లస్టర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 10వ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ %ు% బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.... తెలంగాణ వస్తే రాష్ట్రం అంధకార బంధురము అవుతుందని, తీగెల మీద బట్టలు ఆరేసుకోవాల్సి వస్తుందని సమైక్య పాలకులు ఎద్దేవా చేశారని గుర్తు చేసుకున్నారు. శాపనార్థాలు పెట్టారు... కానీ, వారి ఆశాలను అడియాశలను చేస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ రంగంలో విప్లవాత్మక విజయాలు సాధించిందని తెలిపారు. నేడు అన్ని రంగాలకు నిరంతరాయంగా 24 గంటల పాటు, వ్యవసాయానికి



ఉచితంగా విద్యుత్ సరఫరా చేసే ఏకైక రాష్ట్రంగా తెలంగాణ కీర్తి, దేశం నలుదిశలా వ్యాప్తించిందని అన్నారు. ఉత్తమ రైతుగా ఎంపికైన తాళ్లపెల్లి జగన్నాథం ను శాలువాతో సన్మానించారు. అనంతరం సమావేశానికి హాజరైన రైతుల అందరికి భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, సిఐ సమతొష్, ఎస్ఐ వినయ్, ఏఈఓ వినయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ రైతు కోఆర్డినేటర్ భూక్య రమేష్ నాయక్ మరియు పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్, ఉప సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, గ్రామ రైతు కోఆర్డినేటర్లు మరియు ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, రైతులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శెకల్ల, బుగ్గారం రైతు వేదికలలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

**బుగ్గారం జూన్ 03 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని శెకల్ల,, బుగ్గారం రైతు వేదికలలో



శనివారం రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇచ్చిన పిలుపుతో రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచనల మేరకు అధికారికంగా ఈ రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. షేకల్లలోముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ బిఎస్ లత హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. పంటమార్పిడి విధానం ద్వారా అధిక దిగుబడి, నాణ్యతతో కూడిన పంట పండుతుందన్నారు. సమాయస్ఫూర్తి తో రైతులు పంటలు వేసుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని అన్నారు. స్పెషల్ ఆఫీసర్ లుగా రోడ్లు భవనాల శాఖ డీఈ వెంకటరమణ, డిఆర్ డీఏ అధికారి సురేష్, బుగ్గారం తహాశీల్దార్ ఎండీ పారుక్, ఎంపిడివో తిరుపతి, మండల ఎంపిపి బాదినేని రాజమణి, జడ్పీటిసి బాదినేని రాజేందర్, వైస్ ఎంపీపీ జోగినిపెల్లి సుచెందర్, ఎపిఎం మోహన్ దాస్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస్, అక్షయ్ కుమార్, బుగ్గారం ఎస్సై సందీప్, ఎఎస్సై లక్ష్మీనారాయణ, సిబ్బంది తోపాటు, విద్యుత్ శాఖ అధికారులు శంకర్, రాజేష్, వైద్యాధికారులు, సిబ్బంది, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తాండ్ర సత్యనారాయణ రావు, శెకల్ల, క్లస్టర్ గ్రామాల సర్పంచ్ లు వెల్లటూరి మమత - రమేష్, కోల రాజు, దోరగండ్ల జగన్, బత్తుల తిరుపతి, చెన్నమల్ల దివ్య ప్రవీణ్, కారుకూరి రాధ సత్తన్న, బుగ్గారం క్లస్టర్ సర్పంచ్ లు మూల సుమలత - శ్రీనివాస్, దమ్మ శ్రీలత- నర్సింగం, గాదె తిరుపతి, కొమ్మినేని సుశీల - నారాయణ, మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, గాలిపెల్లి మహేష్, ఎంపిటిసి లు నోముల శ్రీలత చుక్కారెడ్డి, ఉరుమట్ల లక్ష్మి బుచ్చన్న (జిల్లా రైతు బంధు మెంబర్), సామ స్వామిరెడ్డి, రేండ్ల లక్ష్మి రవీందర్, రైతు బంధు అధ్యక్షులు తాడేపు లింగన్న, గోలి తిరుపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ జంగ శ్రీనివాస్, పాక్స్ డైరెక్టర్స్ పెరుక రమేష్, నూర లక్ష్మి, ఇతర శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు, రైతులు, మహిళలు నాయకులు పాల్గొన్నారు.



## జూన్ 3 నుండి 8 వరకు గోదావరి హారతి యాత్రను విజయవంతం చేయండి

**జగిత్యాల జూన్ 03 (ప్రజామంటలు):** గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జూన్ 3 నుండి 8వ తేదీ వరకు గోదావరి హారతి యాత్రను విజయవంతం చేయాలని గోదావరి హారతి రాష్ట్ర కో-కన్వీనర్, రాష్ట్ర రూట్ ఇన్చార్జ్ క్యాతం వెంకటరమణ కోరారు. శనివారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో క్యాతం వెంకటరమణ మాట్లాడారు. గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జూన్ 3న నిజామాబాద్ జిల్లా కందకుర్తి నుండి ప్రారంభమై జూన్ 8 వరకు ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం చేరుకుంటుందని వెంకటరమణ తెలిపారు. బిజెపి జాతీయ నాయకులు గోదావరి హారతి వ్యవస్థాపక చైర్మన్ పి.మురళీధర్ రావు నేతృత్వంలో ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. జల వనరుల పరిరక్షణ దిశలో ప్రజలను సమాయత్తం చేయడంతో పాటు నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరాన్ని ఈ యాత్ర సందర్భంగా ప్రజలకు వివరిస్తామని తెలిపారు. మన రాష్ట్రంలో ఐదు జిల్లాల గుండా ప్రవహిస్తున్న గోదావరి జల వనరులను కలుషితం కాకుండా చేపట్టవలసిన చర్యలను వివరిస్తూ యాత్ర కొనసాగుతుందన్నారు. 6 రోజులపాటు సుమారు 800 కిలోమీటర్ల వరకు గోదావరి తీర ప్రాంతాలలోని 285 గ్రామాల గుండా యాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. జగిత్యాల జిల్లాలో జూన్ 5 సోమవారం ఇబ్రహీంపట్నం మండలం కొండాపూర్ లో ప్రవేశించి ధర్మపురిలోని రాయపట్నం వద్ద ముగుస్తుందని, అనంతరం మంచిర్యాల జిల్లాలో ప్రవేశిస్తుందన్నారు. జూన్ 5న సాయంత్రం ధర్మపురి లోని గోదావరి నదీమ తల్లికి హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని ప్రాంత సంపర్క్ కో కన్వీనర్ వేముల సంతోష్, విశ్వహిందూ పరిషత్ నగర ఉపాధ్యక్షుడు తౌటు రామచంద్రం, కందుకూరి నారాయణ, నెల్లి చందు తదితరులు ఉన్నారు.

## రైతు దినోత్సవం, కాంగ్రెస్ నిరసన

**ధర్మపురి జూన్ 03 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు ఉత్సవాలకు నిరసనగా ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని శనివారం జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్



సందర్శించి నల్ల కండువాలతో నిరసన తెలుపుతూ వడ్ల బస్తాలను మోసి హమాలీ పని చేశారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత నెల రోజులుగా రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, ఈ రోజున స్వయాన మంత్రి కొప్పుల ఈశ్వర్ క్యాంపు కార్యాలయం ఎదుటనే ఒక రైతు వడ్లను పోసి నిరసన తెలపడం జరిగిందని,మంత్రి ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజక వర్గంలో రైతులు ఇన్ని ఇబ్బందులు పడుతుంటే మంత్రి రైతువేదిక ల వద్ద ఉత్సవాలను నిర్వహిస్తున్నారని, రైతులకు ఎం చేశారని రైతు ఉత్సవాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడుతున్న ఇబ్బందుల గురించి స్థానిక అధికారులకు, జిల్లా కలెక్టర్ కు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చి, నిరసన తెలియజేసినప్పటికీ వారిలో ఎటువంటి మార్పు రాలేదని, ఇప్పటికైనా మంత్రి కొప్పుల ఈశ్వర్ కళ్ళు తెరిచి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడుతున్న ఇబ్బందులు తొలగించి త్వరితగతిన ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలని, మిల్లర్లను సైతం కట్టడి చేసి అధిక శాతం కటింగ్ పేరటం రైతులను దోచుకుంటున్న మిల్లర్ల పైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగణబట్ల దినేష్, బ్లాక్ కాంగ్రెస్ 1 అద్యక్షులు ఎంపిటిసి కుంట సుధాకర్, ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింహరాజు ప్రసాద్, ధర్మపురి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందెని మొగిలి, మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, పోచయ్య, ప్రశాంత్ దూడ లక్ష్మణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీళ్ళబండ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట

### రూ.30,000 సహాయం అందించిన మంజులరెడ్డి

**చిగురుమామిడి జూన్ 03 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలంలోని మంచినీళ్ళ బండ గ్రామంలో జరగనున్న బొడ్రాయి ప్రతిష్ట పండుగలో భాగంగా ఈరోజు సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి గ్రామానికి విచ్చేసి గ్రామస్తులతో కలిసి బొడ్రాయి ప్రతిష్ట పండుగ కార్యక్రమం గూర్చి వివరాలు తెలుసుకున్నారు...మంజులరెడ్డి గ్రామంలో జరగనున్న బొడ్రాయి ప్రతిష్ట పండుగలో భాగంగా తన వంతుగా రూ. 30,000 గ్రామ పాలకవర్గానికి, గ్రామస్తులు కి అందచేశారు. సహాయం అడిగిన వెంటనే స్పందించి, పండుగకి తన వంతుగా సహాయం అందించిన మంజులరెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. మంజుల రెడ్డి మాట్లాడుతూ.... బొడ్రాయి ప్రతిష్ట పండుగ గ్రామస్తులు



ఆనందంగా జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ అవకాశం కల్పించిన గ్రామస్తులకి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఇటుకల కుమారస్వామి, ఉప సర్పంచ్ యటికల రాజు, వార్డు మెంబెర్ లు బోయిని సమ్మయ్య, చొప్పరి రాజేందర్, బోయిని రాజయ్య, గ్రామ పెద్ద చొప్పరి రాజయ్య, పరిగల సంపత్, రెడ్డి శ్రీరాములు, చొప్పరి బాబు, యూత్ సభ్యులు సాగర్, గుళ్ల శ్రీకాంత్, బోయిన అజయ్, గోనె కుమార్, మనోహర్, చొప్పరి సంజీవ్, దేవునూరి కార్తీక్, గ్రామస్తులు, యువసేన సభ్యులు తదితరులున్నారు.

PRINTED AND PUBLISHED BY V NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206, PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com